ప్లాస్టిక్ తేన్
ఇంపోర్టెడ్ రా మెటీరియల్‌తో మన్నికకు, నాణ్యతకు, ప్రసిద్ధిగాంచిన ప్లాస్టిక్ తేన్ రమ్యమైన రంగులలోను, అన్ని సైజులలోను [illegible] తక్కువ ధరలో ప్రత్యేకముగా తయారు చేయుచున్నామని తెలుపుచు సంతసించుచున్నాము. మరియు మా ఫ్యాక్టరీలో నాయారగు ప్లాస్టిక్ బర్నీకిట్స్, ప్లాస్టిక్ కేస్ టోకుగాను, చిల్లరగాను కూడ విక్రయించును.
విజయా ప్లాస్టిక్స్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్ : : ఏలూరు (ఆంధ్ర)
మా ప్రొడక్ట్స్ వాడి వ్యాపారానుభవముగల స్టాకిస్టులు కావలెను

ఆంధ్రపత్రిక

301644
Regd No. M 1118
FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 50 : సంచిక 125

నరేంద్ర దర్బార్ బత్తి
Narendra DURBAR BATHI
నరేంద్ర దర్బార్ బత్తి
MFRD BY
INDRA PERFUMERY WORKS
P. B. NO. 23. KOLAR (MYSORE STATE)

సోమవారం 5-8-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రాష్ట్రంలో 150 వేలకు పైగా కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం రద్దు

ఒక్క గుంటూరుజిల్లాలోనే 112 వేలు

కొట్టివేస్తూ శ్రీ బన్సీలాల్ తీర్పు

అధికార, ప్రత్యర్థి, వర్గాలలో తీవ్ర అసంతృప్తి: త్వరలోనే ముఖ్యపరిణామాలు సంభవం

('ఆంధ్రపత్రిక' విలేకరి) హైదరాబాదు, ఆగస్టు 4 :

కాంగ్రెస్ సభ్యత్వముపై వచ్చిన అపీళ్ల పరిష్కారమునకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గము పంపిన పార్లమెంటు సభ్యుడు శ్రీ బన్సీలాల్ మొత్తము ఒకలక్ష యాభైవేల సభ్యత్వాన్ని నిరాకరించినట్లు నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు.

మొత్తము పదిలక్షల సభ్యత్వమునకు సంబంధించిన ఫిర్యాదులు, తగాదాలు పరిష్కారము నిమిత్తము తమకు నివేదించబడినట్లు విమానంలో ఢిల్లీ వెళ్లేముందు "ఆంధ్రపత్రిక ప్రతినిధి"కి శ్రీ బన్సీలాల్ తెలియజేశారు.

"ఫిర్యాదుచేసినవారికి చెప్పుకొనుటకు సంపూర్ణముగా అవకాశము ఇవ్వబడింది. ఈ సందర్భంలో ఎవరు ఏమి చెప్పినా విన్నాను. ఫిర్యాదులను నమ్మగలిగా విచారించినమీదటనే నిర్ణయానికివచ్చాను. అఖిలభారత కాంగ్రెస్‌సంఘం, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నియమావళికి అనుగుణముగనే నిర్ణయాలు జరిగాయి" అని శ్రీ బన్సీలాల్ చెప్పారు.

తమ కృషిలో సంపూర్ణ సహకారమిచ్చినందుకు శ్రీ బన్సీలాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కార్యదర్శి శ్రీ జె. చొక్కారావుగార్లకు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ బన్సీలాల్ నిర్ణయాలు వెల్లడి అయిన వెంటనే పి. సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ముఖ్యమంత్రి అర్కు కామరాజ్‌తో సహా అధికార పక్ష వాయకులతో సమాలోచన కోసము హుటాహుటిని గాంధీభవన్ నుండి బయలుదేరారు.

ప్రత్యర్థివర్గ వాయకుల సంస్థ ఎన్నికల నందగ్గముగ పరిస్థితులను గూర్చి పరస్పరము సమాలోచనలు సాగిస్తున్నారు.

ఉభయవర్గాలు సంధానము సమముచేసుకోవాలని యత్నిస్తున్నట్లుగా రామం కొద్దివారాల్లో ప్రదేశ్‌కాంగ్రెస్ చరిత్రలో పెద్ద మార్పులు రానున్నవని భావిస్తున్నారు. సంస్థ ఎన్నికలు జరుగకపోవచ్చని, అధికార వర్గము ఎన్నికలు సాగకుండా చేస్తున్నారనే అభిప్రాయాల కూడా లేకపోలేదు. ఇటువంటి పరిస్థితి ఏర్పడితే ఎన్నికల నిలిపివేతకు ఆంధ్రలో ఆల్‌పార్టీ ప్రదేశ్‌కాంగ్రెస్‌సంఘం నిరాకరించినా ఆశ్చర్యపడ నవరములేదు. ఇప్పుడప్పుడే వ్యవహారము ఎలానడుస్తుందో చెప్పడము కష్టం.

నిరాకరణకు కారణాలు

సకాలంలో డబ్బు కట్టనందును, పుస్తకాలు ఇవ్వనందును గుంటూరులో 1,12,000 అధికారవర్గ ప్రాథమిక సభ్యత్వాని దాదాపు 4500 కార్యకర్త సభ్యత్వాన్ని రద్దు చేసామ అఖిలభారత కాంగ్రెస్ ప్రతినిధి తీర్పుఇచ్చారు.

కర్నూలుజిల్లాలో 27 వేల ప్రాథమిక సభ్యత్వాన్ని కొంత కార్యశీలక సభ్యత్వాన్ని-అధికారవర్గానికి-అదేకారణాల పై కొట్టివేశారు.

గుంటూరు జిల్లాలో 1,12,000 సభ్యత్వములో ఒక కార్యదర్శి, తనవద్ద 45 వేలు వున్నవని ప్రకటనచేసి 33వేలకే పుస్తకాలు తెచ్చాడని వాటిడబ్బు, జిల్లా కాంగ్రెస్ వాటావారికి చెల్లించడముగాని, పుస్తకాలు ఇవ్వడముగాని చెయ్యలేదట. మరొక కార్యదర్శికి శ్రీ బన్సీలాల్ తంతిని ఇచ్చినా రాలేదట.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులకు వివరాలు చెప్తూ, సమావేశానికు హాజరవుతూ జిల్లా కాంగ్రెస్‌కు పుస్తకాలుగాని, డబ్బుగాని ఇవ్వనందున శ్రీ బన్సీలాల్ అభ్యంతరము తెలిపారుట.

కర్నూలు జిల్లాలోగూడా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సభ్యత్వానికి జిల్లా వాటాడబ్బుగాని, పుస్తకాలుగాని ఇవ్వలేదనీ, రాష్ట్ర ఆఫీసులో కట్టినడబ్బు సకాలంలో కట్టలేదని అభిప్రాయం పడినట్లు తెలుస్తోంది.

గిజ్లేరు తాలూకాలో అభ్యంతరము తెలిసిన మూడువేల సైచిలకు సభ్యత్వాన్నిగూడా శ్రీ బన్సీలాల్ నిరాకరించినట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికోద్యోగి శ్రీ తులసీదాస్ జాదవ్, ప్రదేశ్‌కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు ఇరువురి కలసిన వారు యూనిట్ వారీ జాబితాలు సిద్ధంచెయ్యకపోతే ఎన్నికల జరిగే పరిస్థితి వుందనని హెచ్చరించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది. కార్యదర్శి శ్రీ పెద్ద రాజు వెంకటరావు గూడా శ్రీ జాదవ్‌ను కలిశారు.

ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యను శ్రీ జాదవ్ ఇరువురు సాయంత్రం 4 గంటలకు కలుసుకున్నారు.

జిల్లా నుండి వచ్చిన ఎన్నికోద్యోగుల వివేదికలను గూడా శ్రీ జాదవ్ వింటున్నారు. శ్రీ బన్సీలాల్ సభ్యత్వాన్నిగూర్చి ఇచ్చిన తీర్పు తమకొక ప్రతి అందిందనీ ఇంకా కొని జిల్లాలకు వారు తీర్పు ఇవ్వవలసి వుందని శ్రీ జాదవ్ చెప్పారు.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం ప్రతినిధి శ్రీ బన్సీలాల్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజును ఇక్కడ విచారణ కొనసాగించిన కాలంలో వెళ్లిచూచి వచ్చారు.

సమాజవికాసశాఖమంత్రుల సమావేశాన్ని మొన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రారంభించారు. నెహ్రూ తుదిప్రక్కన నున్నవారు శ్రీ ఎస్. కె. డే, ఆయన సరసన ఉన్నవారు శ్రీ గుల్జారిలాల్ నందా.

"అణ్వస్త్రయుద్ధోన్మాదులతో చైనా ప్రభుత్వం షరీకైనట్లే"

రష్యా నిశితవిమర్శ: మాస్కో ఒప్పందాన్ని పెకింగ్ వ్యతిరేకించడం ప్రపంచాన్ని ధిక్కరించడమేనని హెచ్చరిక

మాస్కో, ఆగస్టు, 4 :

అణ్వస్త్ర పరీక్షల పరిమిత నిషేధం ఒప్పందం "నిష్ప్రయోజనమైనదగా" అంటూ చైనా వ్యాఖ్యానించడం "అపూర్వం అతి విచారకరం" అని సోవియట్ రష్యా గవర్నమెంటు నిశితంగా విమర్శించింది

"ఈ ఒప్పందంపై సంతకం పెట్టకుండా ఉండటానికి ఆకర్షణీయమైన ఇలాంటి అసంపూర్తి వాక్యాన్ని సాకుగా చైనా ఎంచుకున్నదని, అణ్వస్త్రయుద్ధాన్ని అపేక్షించే యుద్ధోన్మాదులతో చైనా కుమ్మక్కు అయినట్లే దీని అర్థమని రష్యా పేర్కొన్నది.

అణ్వస్త్ర పరీక్షల పరిమిత నిషేధం ఒప్పందం మీద సంతకాలు పెట్టడానికి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్, బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోం మాస్కోవచ్చి కొంది గంటలు వ్యవధిలో నే, చైనాను నిందిస్తూ రష్యా చేసిన ఈ ప్రకటనను టాస్ వార్తా సంస్థ ప్రచురించింది.

అంతకుపూర్వం రష్యన్, చెక్ కమ్యూనిస్టుపార్టీల అధికార పత్రికాప్రతినిధులు అణ్వస్త్ర పరీక్షల నిషేధం పరస్పరపై పరస్పరం కటువుగా దూషించుకుంటూ ప్రచురణల ప్రచురించాయి

సోవియట్ నాయకులు, అమెరికాలో పాల్గొనకపోవడమూ ఎత్తు చుపుట కొడుకుతున్నారని చైనాపత్రిక పీపిల్స్ డెయిలీ ప్రకటించింది రష్యన్ కమ్యూనిస్టుపార్టీ, రష్యన్ ప్రజలు క్రుశ్చేవ్‌ను ద్రోహిగా పరిగణించడం భాయమనీ రీతిగా జెడుపుచేసింది.

సోవియట్ అధికార పత్రికా ప్రచారాన్ని మూర్ఖంగా, భాధ్యతారాహిత్యంగా, సామ్రాజ్యవాదాన్ని కల్పిస్తే దాని ఫలితం ఇతరులు అనుభవిస్తారులే అని చైనీయులు ఆశిస్తున్నారని ఎదురుదాడిచేసింది.

ఇవాళ సోవియట్ ప్రభుత్వం చేసిన ప్రకటన, మూడురోజుల క్రితం చైనా చేసిన ప్రకటనకు సమాధానం. అమెరికాతో కలసి రష్యా చైనా వ్యతిరేక కూటం ఏర్పడుతుందని, అణ్వస్త్రాలను పూర్తిగా ధ్వంసం చేసేందుకు సర్వసత్తాధినాయక సమావేశం జరగాలని చైనా ఆ ప్రకటనలో పేర్కొన్నది.

చైనా ఆరోపణలను రష్యా ఈ ప్రకటనలో పూర్తిగా ఖండించింది. రష్యా విదేశాంగ విధానం చేసిన ప్రకటన కేవలం అభూతకల్పన అని అంతర్జాతీయ రంగంలో సోషలిస్టు రాజ్యాలు అనుసరిస్తున్న విధానానికిది పూర్తిగా విరుద్ధమని వ్యాఖ్యానించింది.

"అణ్వస్త్ర యుద్ధాన్ని వ్యతిరేకించే ప్రజలను దూరమైపోయేలా చేసే మార్గమే అణ్వస్త్రపరీక్షల నిషేధం ఒప్పందాన్ని కాదని గలరు. నిరాయుధీకరణకు సిద్ధంగాలేని వారు, నిరాయుధీకరణను వాయిదా వేయడం మాత్రమే ఆకర్షణీయమైన వినాదం మాటున దాక్కుంటారు."

"చిరకాలంగా అణ్వస్త్రపరీక్షలు నిషేధించాలని ప్రజలు కోరుతుండగా, ఆ ప్రజలు కోరేమాన్ని కాదన్నవారు మూర్ఖులే చైనా వాదాన్ని అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై దుర్వ్యాఖ్యానాలు జేసారు" అని సోవియట్ ప్రభుత్వం పేర్కొన్నది.

"రష్యా అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి ఒప్పుకోవడం అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహమనడమే నన్న చైనా విమర్శ సంగతి పరిశీలించి "చైనా దోరణి నిప్పులపై పడి కొట్టుకుంటున్నట్లుగా ఉంది" అని రష్యా సమాధానమిచ్చింది.

అందులో ఇంకా ఇలా ఉంది రష్యా అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి ఒప్పుకున్నంత మాత్రాన, బలాబలాలదృష్టిలో మార్పేమీలేదు. ఎటుచక్కావి, తక్కన్నా ఎక్కువ లాభాలు ఒనగూడే ఎత్తులో ఈ ఒప్పందాని రష్యా అంగీకరించి ఇండేదికాదు."

"భూగర్భంలోని అణ్వస్త్రపరీక్షలను కూడా ఈ ఒప్పందంలో చేర్చినప్పటికి, అది సమగ్రంకాదు. నిరాయుధీకరణ సాధించేక్రమంలో ఒక ఘట్టం మాత్రమే అవుతుంది. నిరాయుధీకరణకు, సరియైన వాతావరణం ఏర్పడేవిధంగా ఇలాటి ఒప్పందం ఎంతగానో ఒక చైనా రష్యా అంటూ అంగీకరిస్తున్నారు కాబట్టి ప్రపంచం మొత్తం తప్పుదారిన పోతోందా, చైనాదే సరియైన దారి అని చైనా ప్రకటనకు అర్థం."

స్వాతంత్ర్యం వచ్చింది మనకేమని అనుకోకండి సర్వశక్తులా దానిని రక్షించుకోండి

చైనా మద్దతుతో కాశ్మీర్‌పై దాడి

పాకిస్తాన్ కుటిలసన్నాహాలు: పంజాబ్ ప్రభుత్వవర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

చైనా సహకారంతో కొద్దివారాలలో కాశ్మీరుపై దాడిచేసందుకు పాకిస్తాన్ తయారవుతున్నట్లున్నదని పంజాబ్ ప్రభుత్వ వర్గాలవారు చెప్పారు.

పాకిస్తాన్ సాయుధదళాలు కాశ్మీరుపై దాడి చేయడానికి, ముందుగా భారీయుద్ధ విమానాలు జరపుతున్నాయని; పాకిస్తాన్ సాయుధదళాలకు సంబంధించిన ఉన్నతాధికారి ఒకరు యుద్ధ విరమణ రేఖ వెంటవున్న ఆగస్థావరాలను తనిఖీ చేశారని, అక్కడవున్న కమాండింగ్ ఆఫీసర్లకు కొన్ని ఆదేశాలిచ్చారని పంజాబ్ రాజధానికి అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

లాహోర్, రావల్పిండి, సియాల్‌కోట్, బహవల్‌పూర్ జిల్లాలలో పాకిస్తాన్ సాయుధదళాలకు అత్యవసరమైన సామగ్రిని ఎక్కువగా తీసుకోవడం జరుగుతున్నదని చండీగఢ్‌కు తెలియవచ్చినది.

భారత-పాకిస్తాన్ సరిహద్దు వెంట పాకిస్తాన్ తన సైన్యాన్ని భారీస్థాయిలో మోహరించనదని కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను ఇక్కడ అధికార వర్గాలవారు ఖండించారు. అయినా, సరిహద్దువెంట పుస్తకాల సైనికకేంద్రంలో సైనికుల సంఖ్యను పాకిస్తాన్ పెంచినదని విశ్వసనీయంగా తెలియవచ్చినది.

కాశ్మీరులో సరిహద్దుప్రాంతాలపైన పాకిస్తాన్ సైనిక కార్యకలాపాలను ఉధృతం చేసిందని జమ్మూ-కాశ్మీర్, పంజాబ్ ప్రభుత్వాలకు సన్నిహిత వర్గాలవారు చెబుతున్నారు.

లడక్‌లో-శ్రీనగర్ రోడ్డు నిర్మాణసంస్థ నిర్మించిన రోడ్డు త్యాత్కబ్బర్కరమైన ఇంజనీరింగ్ ప్రతిభతో చాలుతున్నదని లడక్‌కు 6 రోజులపాటు సందర్శించివచ్చిన 6 మంది పార్లమెంటు సభ్యులు తమ ఆశ్చర్యాన్ని వెల్లడించారు.

కొత్త చక్కెర ఫాక్టరీల స్థాపనకు లైసెన్సులు

ప్రభుత్వ నిర్ణయం: శ్రీ పాటిల్ వెల్లడి: ఏటా మరో 5½ లక్షలటన్నుల ఉత్పత్తికివీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 4

దేశంలో సాలీనా 5 లక్షలటన్నుల చక్కెరను ఉత్పత్తిచేసే పంచదార ఫాక్టరీలను కొత్తగా నెలకొల్పుటకుగాను భారత ప్రభుత్వం లైసెన్సులు ఇస్తుందని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ వెల్లడించారు.

దేశంలో ప్రస్తుతమున్న చెక్కెర ఫాక్టరీల వివరణ ఎక్కడ సాధ్యమైనా, అందుకు ప్రభుత్వము అంగీకరిస్తుందని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

దక్షిణాది ప్రాంతంలో పంచదార ఉత్పత్తిని పెంచడానికి తీసుకోదగు చర్యలను గూర్చి చర్చించే నిమిత్తము ఇక్కడ జరుగుతున్న ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు ముఖ్యమంత్రుల ఉన్నతస్థాయి సమావేశం సందర్భంగా కేంద్రమంత్రి శ్రీ పాటిల్ నేడు ఢిల్లీ నుండి విమానంలో యిక్కడకు వచ్చారు. సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, మద్రాసు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. కక్కన్‌గార్లు హాజరయ్యారు. చెక్కెర ఉత్పత్తిని పెంచేందుకు వీలుగా చెరకు పుత్పత్తిదారులకు యివ్వవలసిన ప్రోత్సాహమును గూర్చి కూడా ఈ సమావేశము చర్చిస్తుంది.

మొత్తంమీద దక్షిణాది ప్రాంతంలోను, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ చెక్కెర అధికోత్పత్తికి మంచి అవకాశం జరిగిందని శ్రీ పాటిల్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరగలేదు

ఆహారపదార్థాల ధరలు సాధారణంగా పెరిగిపోయాయని చెప్పడం సరికాదని శ్రీ పాటిల్ అన్నారు. బియ్యం ధరలు కొంచెంగా పెరిగాయని అంగీకరిస్తూ, అందుకు కారణము మద్రాసు, ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో పంటలలో వర్షాలురాక 15 లక్షల టన్నులమేరకు పంట తగ్గిపోవడమేనని ఆయన అన్నారు.

దేశంలో ఆహారపదార్థాలధరలు 58 శాతం కంటే గోధుమలు, జొన్నలు, మొక్కజొన్నలను ప్రజలు వాడుకుంటున్నారని, వీటి ధరలు పెరగలేదని, వాస్తవానికి వీటి ధరలు పడిపోయాయని కేంద్రమంత్రి పాటిల్ అన్నారు.

నేటి మధ్యాహ్నము లోధరంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కలసుకుంటారని, మంత్రివర్గానికి తాము రాజీనామా యివడానికి కారణమను, దయచేసి రాజీనామాను ఆమోదించమని పత్రికి చేయకూడదని విన్నవించుకోవడాని గల కారణమును రాష్ట్రపతికి వివరిస్తారని తెలుస్తోంది.

అణ్వస్త్రపరీక్షల నిషేధసంధి

ఈ 8 న భారత్ చేరాలు

మాస్కో, ఆగస్టు 4: అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై రష్యా, అమెరికా, ఇంగ్లండుల మధ్య కుదిరిన పాక్షిక ఒప్పందంపై ఆగస్టు 8 వ తేదీన సంతకంచేస్తుందని నిన్న ఇక్కడ తెలిసింది.

ఈ పాక్షిక ఒప్పందంలో తన తరపున చేరాలు చేయడానికి భారత ప్రభుత్వం మాస్కోలోనిలన రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్‌కు అధికారమిచ్చింది. భారత కాలమానం ప్రకారం రేపు రాత్రి 7 గంటలకు రష్యా, అమెరికా, ఇంగ్లండ్ దేశాల విదేశాంగ మంత్రులు క్రెమ్లిన్‌లో పై ఒప్పందంలో చేరాలు చేశారు.

అణ్వస్త్రపరీక్షలు నిషేధించ వలసిందిగా అగ్రరాజ్య త్రయానికి భారత ప్రధాని శ్రీ నెహ్రూ 9 నిండ్ల క్రితం చేసిన విజ్ఞప్తి ఆమోదమే ప్రధానంగా ఈ పాక్షిక ఒప్పందమని ఇక్కడ పరిశీలకులు భావించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని ప్రతిపాదించిన మొదటి దేశముగానే భారత్, మాస్కోలోకుదిరిన ఈ ఒప్పందానికి మొట్టమొదటి దేశంగా తన మద్దతు ప్రకటించింది. అగ్రరాజ్యత్రయాన్ని తప్పిస్తే, ఒప్పందంలో సంతకం చేసే మొదటి దేశముగూడా భారత్ కావచ్చు.

రేపు జక్కరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ సమక్షంలో జరిగే లాంఛనమైన కార్యక్రమంలో ఈ ఒప్పందంలో అగ్రరాజ్యత్రయ ప్రతినిధులు సంతకాలు చేయడం జరుగుతుంది.

నిరాయుధీకరణపై అధినాయక సమావేశానికి చైనా చేసిన ప్రతిపాదనగూర్చి వ్యంగ్యంగా లార్డ్ హోమ్ యిలా అన్నారు: "తీసుకున్న అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందం ప్రయోజనం దానికి వుంటుంది. అది ఎప్పుడైనా సిద్ధాంతపరమైనదికాదు. అణ్వస్త్ర పాటవ పరీక్షలు మానవజాతికి హానికరమని మేము అంగీకరించాము; ఆ పరీక్షలు, ముఖ్యంగా వాతావరణంలో ఆ పరీక్షలు జరుపకుండేందుకు మేము ప్రయత్నించాలి. ఈ ఒప్పందం చైనాకు వ్యతిరేకంగా ఉద్దేశించబడినదికాదు. చైనా కూడా ఈ ఒప్పందంలో చేరుతుందని ఆశిస్తున్నాము.

చైనా ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 4: అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించడము, ధ్వంసం చేసేసే సర్వసత్తాధికారి పర్యంచేయించడము ఒక అధినాయక సమావేశాన్ని ప్రతిపాదిస్తూ చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై లేఖ న్యూఢిల్లీకి అందినది. ఇదేవిధంగా అణ్వాయుధాల అధినేతలకు చైనాప్రధాని లేఖలు అందజేయబడినవి. ఈ లేఖకు భారతప్రభుత్వము సమాధానము పంపుతుందని, అధినాయక సమావేశం ఏర్పాటు విషయమును జెనీవాలో 18 దేశాల సమావేశము చర్చిస్తున్నందున, చైనాప్రధాని ప్రతిపాదనకు భారత్ అంతగా ఆసక్తి చూపక పోవచ్చని తెలుస్తోంది.

బోర్నియో, సారవాక్‌పై సమితి ఆధిపత్యం

రిఫరెండంవరకు ఏర్పాటు: మనిలా చర్చలలో రాజీ: సోమవారం సమష్టిప్రకటన

మనిలా, ఆగస్టు 4 : ఉత్తర బోర్నియో, సారవాక్‌లలో రిఫరెండం ఫలితాలు తేలేవరకు వాటిని ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోవుంచగలరని తెలుస్తున్నది.

మలేసియాఅధినాయక సమావేశంలో ఇట్టి రాజీఫార్ములాకు రూపకల్పనలు జరుగుతున్నట్లు ఇండోనేసియా వర్గ మొకటి వెల్లడించింది.

ఆగస్టు 31 వ తేదీ మలేషియా సమాఖ్య అవతరించినప్పుడు మలయా ప్రధాని శ్రీయుత అబ్దుల్‌రహ్మాన్ రెండు బోర్నియో ప్రాంతాలపై సార్వభౌమాధికారం వహించారని, రాజీపథకంలోని ఒక ముఖ్యాంశ మిది అని అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి 15 వ తేదీలోగా రిఫరెండం జరుగగలదట. ఆలోగ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ సారవాక్, ఉత్తర బోర్నియోలో పరిస్థితి పరిశీలించి పరిశీలకులతో కొందరు వస్తున్నారు:

ఇండోనేసియా, మలేయా, ఫిలిప్పీన్స్ మంత్రులు దాదాపు సమాధానానికి వచ్చినట్లు ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ లోపెజ్ అన్నారు. మలే అధినాయక సమావేశం సమష్టి ప్రకటన నేటి ఉదయానికి సంసిద్ధమౌతుందట.

సోమవారం ఉదయం జరిగే సమావేశంలో సమిటి ఒప్పందపై (జూన్ 7-11 తేదీలలో మనిలా విదేశాగమంత్రులు చేసిన సిఫారసులే ఈ ఒప్పందం) సంతకాలు జరగవచ్చు. మలయా బోర్నియో ప్రాంతాలు, సింగపూర్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్‌లంతా కూడా మలేరాజ్యాల కన్ఫెడరేషన్ లేదా మాఫిండో స్థానసూత్రాలకు పుడగల మలి ప్రకటనపై కూడా సంతకాలు జరుగగలవు.

అధినాయక సమావేశం సమష్టి ప్రకటనపై సంతకాలు జరుగగలవని తెలుస్తున్నది.

ప్రగతి దేశాలకు అమెరికన్ సహాయం

వాషింగ్టన్, ఆగస్టు 4 : అభివృద్ధి చెందుతున్న దేశాలకు అమెరికన్ సహాయం యొక్క సమర్థతను పెంచేందుకు అమెరికన్ అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ డైరెక్టర్ శ్రీ డేవిడ్ బెల్, కొత్తచర్యలు ప్రకటించారు.

ఇతర దేశాలకుపోయే డాలర్ ప్రవాహాన్ని తగ్గించవలసిన ఉద్దేశించబడిన ఈ చర్యలు అమెరికాలో కొనుగోలుకు నిర్దేశించబడిన అమెరికన్ విదేశీ సహాయపు నిధులు తగ్గాని, 1962 63 సంవత్సరంలోని 80 శాతం కన్నా పెచ్చించాలని ఉద్దేశిస్తున్నాయి.

అమెరికా ఎగుమతిచేసే సరుకులను అభివృద్ధి చెందుతున్న దేశాలు కొనటానికి తమ నగదు యిచ్చుముందు పెట్టుబడి పెట్టడం శ్రీ బెల్ చెప్పారు.

అమెరికా ఎగుమతిచేసే సరుకులను సమకూర్చే చేయటంమీదనే భద్రత్ సహాయం ఎక్కువగా కేంద్రీకరించబడుతుందన్నారు.

చాలా ఎత్తున ఎగిరే హెలికాప్టర్లు: ఫ్రాన్సుతో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 4: భారత సాయుధ దళాల రవాణా పటిమ వృద్ధిపరచేందుకు ఆలౌట్ హెలికాప్టర్లు అనేకం ఖరీదు చేసేందుకు ఫ్రెంచి సంస్థ సుద్ ఏవియేషన్‌తో భారత్ కొత్తగా ఒక ఒప్పందంపై సంతకాలు చేసుకొన్నది.

చాలా ఎత్తులో ప్రయాణం చెయ్యడానికి వినియోగపడగలవు. చైనా దురాక్రమణ ప్రతిఘటనకుకూలంగా ఇవి అతి త్వరగా భారత్ చేరనున్నట్లుకూడా తెలియవచ్చింది.

ఫ్రాన్సు ఇటీవల జరిగిన సంధిలో రెండు కోట్ల డాలర్లు యివ్వడం చేసింది. ఈ ఖాతాలోనే విమానాలు రానున్నవి.

భారత్‌పై విమానదాడిచేసే దుస్సాహసానికి చైనా దిగదని అనుకొంటున్నారు. భారత్ సరిహద్దులపై విమానాలను చొచ్చుకుపోనిస్తే లాగలు పరిణామాలను చైనాగుర్తించగలదని భావిస్తున్నారు. గత తొలకాలంలో చైనా దురాక్రమణ సాగించినప్పటికీ భారత్ యుద్ధం ప్రకటించకపోవడం, దౌత్యసంబంధాలు తెగకపోవడం ఈ సందర్భంలో గమనార్హమంటున్నారు.

విమానయుద్ధమే సంభవిస్తే, సమర్థవంతమైన పారంపర్యమైన పాశ్చాత్యరాజ్యాలు చెయ్యవేసుకోవడం తథ్యమని చెబుతున్నారు.

కాగా టిబెట్‌లో చైనాకు సమురునిల్వలు స్వల్పమని, జెట్ విమానాలకు సదుపాయాలు లేవని చెబుతున్నారు.

కాశ్మీరుకి సహాయం చెయ్యలేని వర్షబుతువు ఈశాన్యమండలంలో పురోగతికి చైనాకు అనుకూలం కావచ్చునని ప్రవీణులు అభిప్రాయం.

ఈశాన్య మండలంలో ఖాళీచేసిన ప్రాంతాలలో చైనీయులు తిరిగి దురాక్రమణచేసే ప్రమాదం వున్నదంటున్నారు.

మాస్కోనుంచి భారత్‌కు చోదితాస్త్రాలు లభ్యంకావడం తథ్యమని తెలుస్తున్నది.

భారత్‌లో యుద్ధ కర్మాగార నిర్మాణానికి సహాయం చేయడానికి చెకోస్లావేకియా ఒక ప్రతిపాదన చేసింది.

ఏమైనా చైనాను ఎదుర్కోవేందుకు భారత్ సర్వసిద్ధమైవున్నది.

అణ్వస్త్రపరీక్షల నిషేధం

ఈ 8 న భారత్ చేరాలు

మాస్కో, ఆగస్టు 4: అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించడము, ధ్వంసం చేసేసే సర్వసత్తాధికారి పర్యంచేయించడము ఒక అధినాయక సమావేశాన్ని ప్రతిపాదిస్తూ చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై లేఖ న్యూఢిల్లీకి అందినది. ఇదేవిధంగా అణ్వాయుధాల అధినేతలకు చైనాప్రధాని లేఖలు అందజేయబడినవి. ఈ లేఖకు భారతప్రభుత్వము సమాధానము పంపుతుందని, అధినాయక సమావేశం ఏర్పాటు విషయమును జెనీవాలో 18 దేశాల సమావేశము చర్చిస్తున్నందున, చైనాప్రధాని ప్రతిపాదనకు భారత్ అంతగా ఆసక్తి చూపక పోవచ్చని తెలుస్తోంది.

అన్నారు.

నేటి మధ్యాహ్నము లోధరంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కలసుకుంటారని, మంత్రివర్గానికి తాము రాజీనామా యివడానికి కారణమను, దయచేసి రాజీనామాను ఆమోదించమని పత్రికి చేయకూడదని విన్నవించుకోవడాని గల కారణమును రాష్ట్రపతికి వివరిస్తారని తెలుస్తోంది.

ప్రణాళికల్లో విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 1: ప్రాథమికావసరమైన విద్యపట్ల ఎంతటి ప్రాధాన్యతనిచ్చామో, దానికి ప్రాధాన్యతనివ్వాలి. దేశంలో అమలుజరుపబడే పథకాలలో అయా అంశాలకు యివ్వబడిన ప్రాధాన్యతల మూలంగా బాల బాలికల శ్రేయస్సు విస్మరించ బడుతున్నది. దేశంలో నిర్బంధోన్నత పాఠశాలలు ప్రవేశపెట్టిన వడింది. అని మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తన విచారాన్ని వెల్లడించారు.

భారత-అమెరికా సహకారంలో "భారత-అమెరికా; అవినాభావనలో అటుంకము" అన్న విషయంపై నిర్వహించ బడిన సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ యింకా ఇలా అన్నారు: "మనస్సులు ఫుండలుసినివిధంగా లేవు. మనం ఇంకా పెనుకటి కాలంలో లాగే వున్నాము. గనుకనే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. నేడు గృహము అందరికి అలవాలమైన వస్తువు కాదు; జాతీకి సమగ్రమైన చిహ్నము. నేను భారత హైకమీషనర్‌గా ఇంగ్లండ్‌లోను, రాయబారిగా అమెరికాలోను వున్నప్పుడు అవసరమైన అర్హతలు లేకుండానే విద్యార్థులు విదేశాలకు రావడంచూచాను. ఎవరి కేదానికి విద్యార్థుల విద్యా ప్రమాణము దిగజారిపోతుందేమో చాలా విచారకరమైన విషయము. విషయాలను గ్రహించుకునే దశకు విద్యార్థులు తగినంతగా అర్హులుకారేమో. ఇందులో విద్యార్థుల తప్పేమీలేదు. వారికి సక్రమంగా విద్యగరపడము లేదు."

సదస్సుకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప అధ్యక్షత వహించారు. అమెరికా, భారతీయ విశ్వవిద్యాలయాల విద్యార్థులు హాజరయ్యారు.

అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ డబ్ల్యు. జె. లేన్ స్వాగత వచనాలు పలుకుతూ, ప్రణాళికలద్వారా భారత్ సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు.



వెస్ట్‌ఇండీస్, ఇంగ్లాండ్ క్రికెట్‌జట్లమధ్య లీడ్స్‌లో జరిగిన నాలుగవ టెస్ట్. వెస్ట్‌ఇండీస్ కెప్టెన్ వారల్ కొట్టిన బంతిని ఇంగ్లండ్ జట్టులో నిజంపార్క్స్‌స్టంప్‌ల వెనుక పట్టివేసిన దృశ్యం.

* వర్గ ప్రకటనలు *

ఏజెంట్లు కావలెను

ప్రత్యేకమైన సరికొత్త నమూనాల 1964 క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఇండియా అంతటా ఏజెంట్లు కావలెను. వివరాలకు: Parksons, Industrial Estates, Lal Baug, Bombay-12- Phone: 41929. Grams: 'Parkprint'

కావలెను

అనుభవజ్ఞులైన తెలుగు కంపోజిటర్లు, ప్రూఫ్‌రీడరు కావలెను. వివరాలు వ్రాయండి: కళా ప్రింటర్స్, 16, ఉస్మాన్ రోడ్డు, మద్రాసు-17.

ఇంగ్లీషు పుస్తకములు

HOW TO SPEAK & WRITE CORRECTLY 240 పేజీలు రు 2-50. A Dictionary of idioms & Phrases Rs. 1-50 పోస్టేజీ అదనం. A. S. Money & Co., (AP), 24, Veerasami Pillai St, Madras-1

నోటీసు

విజయవాడ మ్యునిసిపాలిటీ

పాత మునిసిపల్ ఆఫీసు భవనపు పైకట్టడపుభాగములు మరలచి క్రయించుటకు మునిసిపల్ కమిషనరు లేక వారిచేత ఎన్నుకోబడిన వారిచే తేదీ 10-8-63 ఉ॥ 11 గంటలకు బహిరంగ వేలము వేయబడును. ఈ వేలము శ్రీ గుండు నారాయణస్వామి, విజయవాడ వారి ప్రథమ వేలపుసొమ్ము రు. 23,250/- లతో ప్రారంభించుమా జరుగును. పాటదారులు అమ్మకపు షరతులు, నుమూరు పరిమాణములకు సంబంధమైన ఇతర వివరములు వగైరాలకు రు. 5/- చెల్లించి ఆఫీసు పనిగంటలలో మునిసిపల్ ఇంజనీరువద్దనుండి పొందవచ్చును. శ్రీ జి. నారాయణస్వామి తప్ప ఇతరులైన వారు డిపాజిట్టు క్రింద రు. 3000/- లేదా 9-8-63 న గాని అంతకుముందుగాని మునిసిపల్ ప్రెజిడీలో ఆఫీసు పనిగంటలలో చెల్లించవచ్చును. పదరు రసీదును అమ్మకపు సమయంలో దాఖలు చేయవలెను. జయముపొందిన పాటదారు అదనపు డిపాజిట్టు క్రింద రు. 2000/- చెల్లించవలెను.

(సం) మహమ్మద్ ఖషీర్ అహమద్,
విజయవాడ. | మునిసిపల్ కమిషనర్.

తెనాలి మున్సిపాలిటీ

టెండరు నోటీసు

తెనాలి మునిసిపాలిటీలోని యిన్‌ఫీరియర్ మరియు మీనియల్ సిబ్బందికి 1963-64 సం॥ నకు గుడ్డలు, చెప్పులు వగైరా సమకూర్చుటకు సీలువేయబడిన టెండర్లు ది. 10-8-63 వ తేది సాయంత్రం 4 గం॥ వరకు మునిసిపల్ కమిషనరుగారికే స్వీకరించబడును. టెండరుతోపాటు శాంపిల్సు పంపించవలయును. టెండరుదారు టెండరు దరవతుగా రు. 200-00లు. (బ్యాంకు అయిటమాకు) లోబడు మునిసిపల్ ప్రెజిడీలో చెల్లించవలయును. టెండరు నిబంధనలు యితర విషయములు ఆఫీసు పనివేళల లోపలికొనవచ్చును. టెండరు మెడ్యూలు రు.1 చెల్లించి పొందవచ్చును. టెండర్లు అదేరోజున సాయంత్రం 4-30 గంటలకు హాజరుగా నున్న టెండరుదార్ల సమక్షమునదెరువబడును.

A (1) సీరెలు:-రెండవ కాలిటి పట్టు జడి 40 నెంబరు 6-40 మీటర్లు (7 గజములు) మీ. 1-11 నుండి మీ. 1-14 (44" నుండి 45") వెడల్పుగలవు రంగు గ్యారంటీతో.

(2) జాకెట్టు గుడ్డలు:-వీరెల రంగులో సాదావి పూలుగుడ్డలు, రంగు గ్యారంటీతో వెడల్పు మీ.0-69 (3/4 గ) వెడల్పు మీ.1.14 మీ (1 1/4 గ)లో.

(B) (1) దోవతులు:-40 నెంబరు పట్టు జడి 6-40 మీటర్లు (7 గజములు) మీ. 1-24 నుండి మీ. 1-26 వరకు (49" నుండి 50" వరకు)

(2) ఉత్తరీయములు:-40 నెంబరు పట్టు జడివి సాదావు మీటర్లు 4-80 (5 1/4 × గజములు మీ 1-11 నుండి మీ1-14 వరకు (44" నుండి 45" వరకు).

(C) (1) కాక్కిడీలు (పొట్టు నిక్కర్లకు మీటర్లు 0-73 (29" అం) తక్కువ కాకుండా వెడల్పు ఉండవలయును.

(2) కాకిమ్యాటు:-(చొక్కాలకు) మా 0-83 లకు (33" అం) లకు తక్కువ లేకుండా వెడల్పు ఉండవలయును.

తెనాలి. 6-7-63 } (సం) ఎస్ ఎం.మూర్తుజా, మునిసిపల్ కమిషనరు.

పశువుల వేలము నోటీసు

ముర్రా జాతికి చెందిన గేదెలు, పడ్డలు, దూడలు, ఒడగోలు ఆవులు, దూడలు మొత్తము సుమారు 40 పశువులను 11-8-63 తేదీ ఆదివారము ఉ॥ 11 గంటలకు విశాఖపట్టణం, హనుమంతవాక గవర్నమెంటు డైరీ ఫారం ఆవరణలో వేలము వేయబడును. వేలము పాడదలచినవారు రూ. 100/- ధరావత్తు చెల్లించవలయును. వేలములో పశువులను కొనినవారు మొత్తము సొమ్మును వెంటనే చెల్లించి ఫారము అధికారుల అనుమతిపై పశువులను తోలుకొని వెళ్ళవలయును.

కారణము తెలుపకయే వేలము రద్దుచేయుటకుగాని, కలుపుటకుగాని సూపరింటెండెంటు గార్కి హక్కుగలదు: ఇతర షరతులు విషయములు పదరు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

సూపరింటెండెంటు,
గవర్నమెంటు డైరీఫారం,
హనుమంతవాక, విశాఖపట్టణం-4.

నోటీసు

విజయవాడ మ్యునిసిపాలిటీ

ఎలెక్ట్రికల్, మెకానికల్ మరియు సేనిటరీ ఫిట్టింగులను చేర్చకయుండు మ్యునిసిపలు ఇంజనీరు నివాస గృహము పైకట్టడమును తేదీ 12-8-63 ఉ॥ 10 గంటలకు మునిసిపల్ కమిషనరు లేక వారిచే ఎన్నుకోబడినవారి చేత పై అవరణముయందు బహిరంగవేలము వేయబడును. అమ్మకపు షరతులు, నుమూరు పరిమాణముల మెడ్యూళ్ళులను మునిసిపల్ ఇంజనీరు వద్దనుండి ఆఫీసు పనిగంటలలో పొందవచ్చును. భవనమును ఏ రోజునైనను ఉ॥ 10 గంటలనుండి సా॥ 5 గంటలవరకు పరిశీలించేసికొనవచ్చును. పాల్గొనగలదని పాటదారుడు ఎర్నెస్టు డిపాజిట్టు క్రింద రు 500/- తేదీ 10-8-63 న గాని అంతకు ముందుగాని మునిసిపల్ ప్రెజిడీలో చెల్లించి సదరు రసీదును అమ్మకపు సమయమందు దాఖలు చేయవలెను. జయముపొందిన పాటదారు అదనపు డిపాజిట్టు క్రింద రు.500 చెల్లించవలెను.

(సం) మహమ్మద్ ఖషీర్ అహమద్,
విజయవాడ. | మునిసిపల్ కమిషనర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గవర్నమెంటు కాంపౌండర్ల (సబ్సిడియరీ) పరీక్ష సెప్టెంబరు 1963

(ఆంధ్రప్రాంతము)

విశాఖపట్నం, ఆంధ్ర మెడికల్ కాలేజి, ఫార్మకాలజీ డిపార్టుమెంటునందు 1963 సెప్టెంబరు 24-వ తేది మంగళవారము, ఉ॥ 10 గంటలనుండి మ॥ 1 గంటలవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాంపౌండర్ల (సబ్సిడియరీ) (వ్రాత) పరీక్ష జరుగును.

వ్రాతపరీక్ష సమయములో (ప్రాక్టికల్స్, పేపర్లు పరీక్షలయొక్క తేదీలు, వేళలు, డిప్యూటీ ఛేర్మెన్, బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ఫార్ కాంపౌండర్స్ మరియు ప్రొఫెసర్ ఆఫ్ ఫార్మకాలజీ, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం వారు తెలియపరచెదరు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను, యీ క్రింది ఫారములో డిప్యూటీ ఛేర్మెన్, బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ మరియు ప్రొఫెసర్ ఆఫ్ ఫార్మకాలజీ, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం వారికి 12 సెప్టెంబరు 1963 లేదీనగాని అంతకుముందుగాని చేరునట్లు పంపవలెను. సదరు లేదీకి దరిమిలాన పై పరీక్షలకు హాజరగుటకై పంపు దరఖాస్తులు యేవియు అందుకొన బడవు.

పరీక్షకు ఫీజు రు. 12/- అభ్యర్థులందరు పరీక్ష రుసుమును ప్రభుత్వ ఖజానాలో "XXIII జి. మెడికల్ మిసలేనియస్" అను భాతాకు జమకట్టవలెను. ఈ ఫీజు యే స్థితిలోను వాపసు ఇవ్వబడదు.

సప్లిమెంటల్ విద్యార్థులకు మరి ఒక అవకాశము ఇవ్వబడును. అనగా ప్రస్తుతము జరిగే 1963 సెప్టెంబరు పరీక్షకు కుండా 1964 మార్చిలోగాని పరీక్ష నదుపబడును. 1964 మార్చి తరువాత/యెన్నటికి/మరొక సప్లిమెంటల్ పరీక్ష జరుపబడదు.

దరఖాస్తు ఫారము (ఆంధ్రరీజియన్)

(ఎ) అభ్యర్థి పేరు:
(బి) పూర్తి అడ్రసు:
(సి) లోగడ పరీక్షకువెళ్ళిన రిజిస్టరు నెంబరు:
(డి) లోగడ హాజరైన నెల, సంవత్సరము:
(ఇ) లోగడ హాజరైన సెంటర్: .....

తేదీ..... అభ్యర్థి సంతకము.
స్థలము .....

శ్రీరంగం

భారత హాకీజట్టుకు చరణ్ జిత్‌లాల్ నాయకత్వం

బల్బీర్‌సింగ్ శిక్షకుడు: జలంధర్‌లో శిక్షణ కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 4: రోయన్స్‌లో (ఫ్రాన్సు) జరుగనున్న అంతర్జాతీయ హాకీ టోర్నమెంటులో పాల్గొనగల భారత జట్టు అధికారులుగా దాదాపు అందరూ పోలిసు అటగాళ్లే వుండగలరని ఇప్పటికి అందిన సమాచారంబట్టి తెలుస్తున్నది.

ఆగస్టు 25 వ తేదీ ప్రాంతాలకు కాని అసలు టీము ఏదో ఖచ్చితంగా తేలనప్పటికి కొందరు పోలీసు ఆటగాళ్లు టీములో అధికారపోదలో వుండడం లభ్యమవుతున్నదని చెప్పవచ్చు.

ఈ సందర్భంలో యిక్కడి హాకీ వర్గాలలో క్రిందివారిపేర్లు ఎక్కువగా వినవస్తున్నవి.

కెప్టెన్ చరణ్ జిత్‌లాల్ (పంజాబ్ పోలీస్.)

శిక్షకుడు: బల్బీర్‌సింగ్ (పంజాబ్ పోలీస్ ఆఫీసర్, ప్రస్తుతం ఈయన పంజాబ్ ప్రభుత్వ క్రీడాశాఖలో పనిచేస్తున్నారు.)

మేనేజర్: ఇంద్రమోహన్ మహాజన్ (బి. ఎస్.) ఉత్తర రైల్వే సెక్యూరిటీ శాఖ.

అంపైర్: జిమ్మి నగర్వాలా (గుజరాత్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్)

జలంధర్‌లో హాకీ శిక్షణ కేంద్రం

గత గురువారంనుంచి జలంధర్‌లో హాకీ శిక్షణకేంద్రం నిర్వహించబడుతున్నది.

వివిధ రాష్ట్రాలనుంచి 22 మంది హాకీ ఆటగాళ్ళు ఉన్నతశిక్షణ పొందుతున్నారు.

విద్యార్థులలో క్రీడా ప్రావీణ్య వృద్ధి

పూనా విశ్వవిద్యాలయంచే 43 వేలు ప్రత్యేకింపు

పూనా, ఆగస్టు 4: 1963-64 లో విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన క్రీడా కార్యక్రమాల నిర్వహణకు 43,000 రూపాయలు ప్రత్యేకించి పూనా విశ్వవిద్యాలయం బోర్డు తీర్మానించింది.

గత రెండు సంవత్సరాలలోనంటె 5,000 రూపాయలు ఈసారి హెచ్చుగా కేటాయించారు.

బడేళ్ళులేక అంతకు మించి విశ్వవిద్యాలయ జట్టుకు శిక్షణ నిచ్చినవారిని సత్కరించేందుకు కూడా తీర్మానించారు.

పూనా విశ్వవిద్యాలయం వచ్చే నవంబర్‌లో అంతర్విశ్వ విద్యాలయ కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తుంది.

డాన్‌వార్డ్ మృతి

బ్రిటిష్ ప్రభుత్వాన్ని కదల్చిన కేసులో కీలక పాత్రధారి

లండన్, ఆగస్టు 4: బ్రిటిష్ ప్రభుత్వాన్ని కదలించివేసిన రంకు పురాణంలో కీలక పాత్రధారి డా. స్టీఫెన్ వార్డు రెండు దర్మీతి ఆరోపణలపై తాను శేరస్తుడైనట్లు తెలుసుకోకుండ నే నిన్న ఆస్పత్రిలో మరణించారు.

50 ఏళ్ళ ప్రాయమున్న డా॥ వార్డ్ నిద్రమత్తు బిళ్ళలను మితిమించి మ్రింగిన కారణంగా బుధవారంనాటి ఉదయం యిక్కడి ఒక ఆస్పత్రిలో చేర్చబడ్డారు. నిన్న మధ్యాహ్నం 2-50 కి (ఇక్కడంటి భారత కాలమానం రాత్రి 8-20) ఆయన మరణించారు.

వార్డ్ సదరుడు పీటర్ రాత్రంతా అస్పత్రిలో ఆయన మంచంవద్దనే కనిపెట్టుకొని ఉన్నారు. ఎర్రగులాబీ గుత్తి, అదే రంగు గల యింకో పూగుత్తి ఒకటి ఆయన గదిలో ఉన్నాయి.

డా॥ వార్డ్ మరణంతో, ఎనిమిది రోజుల పాటు వడిచిన ఓల్డ్ బెయిలీ న్యాయ విచారణలో భరతవాక్యం పలికినట్లయింది. మిస్ క్రిస్టైన్ కీలర్ (21) మిస్ మారిలిన్ రైస్ డేవిస్ (మాంఛి) (18) లు అవినీతికరంగా ఆర్జించే ద్రవ్యంమీద పొట్ట పోసుకుంటున్నట్లు తీసుకురాబడిన అభియోగంపై డా. వార్డ్ నేరస్తుడుగా నిర్ణయించబడ్డారు.

ఇంకో మూడు ఆరోపణలలో ఆయన నేరం చేయలేదని పేర్కొనబడ్డది, వార్డ్ తన ముందు హాజరు కాగలిగేవరకు శిక్ష వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి మార్షల్ పేర్కొనివున్నారు.

ఇప్పటికి యీ అభియోగానికి సంబంధించిన వృత్తాంతమీద "ఆగస్టు 3 న మరణించాడు" అని వ్రాయబడుతుంది. అంతటితో యీ అభియోగం పరిసమాప్తమవుతుంది.

వార్డ్ కడపటిలేఖ

శ్రీ జోన్స్‌కు వ్రాసిన ఒక లేఖలో "ఈ పని యిక్కడ చేయవలసి వచ్చినందుకు నేను చాలా విచారిస్తున్నాను. కోర్టులోను, పీఠర్లోను ఆ భయానక వ్యవహారం—" నిజంగా అది నా ఊపిరాడు అంతరవిషయం. నన్నెరిగినగు అక్షరాలతో వ్రాయబడిన యీ లేఖ డా॥ వార్డ్ వ్రాసిన కడపటి 12 జాబులలో ఒకటి. మూడవపుట మధ్యలో యీ లేఖ అసంపూర్ణంగా ఆగిపోయింది.

కీలర్ విచారం

మిస్. కీలర్ న్యాయస్థానం ఆమెతరఫున ఒక ప్రకటనచేస్తూ డా॥ వార్డ్ మరణవార్త విని తమె చాలా క్షోభించిందని తెలిపారు.

తన జీవితగాథ ఆధారంగా తీయదలచిన ఒక చిత్రంలో మిస్-కీలర్ యిచ్చిన పాత్రను వదంచటం లేదని యీ ప్రకటన పేర్కొన్నది. తొలి నిర్ణయాల ప్రకారం యీ చిత్రం షూటింగ్‌పై వారం ప్రారంభం కావలసి ఉంది. అయితే ఆ ఫిలిం కంపెనీ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ యీ ఫిలిం షూటింగును వాయిదా వేయటం జరుగుతుందనీ, ఆమె ఆ చిత్రంలో తన పాత్రను నిర్వహించగలస్థితికి త్వరలో రాగలదనే ఆశను మనీ ఆశపడుతున్నారు.

ప్రమ్యటంగా ధైర్యశౌర్యాలు ప్రదర్శించినందుకు క్రింది వలగురు సైనికులకు మహావీరచక్రాలు బహూకరించబడినవి. పైవరుసన: (ఎడమవైపు) లెఫ్టినెంట్ వి. పి. డెబ్రాస్; (కుడివైపు) నాయక్ నైన్‌సింగ్; క్రింది వరుసన: (కుడివైపు) రైఫిల్‌మాన్ జస్వంత్‌సింగ్‌రావత్; (ఎడమవైపు) సిపాయిలాన్సర్ రామ్: వీరిలో మొదటి ముగ్గురు చనిపోయారు.

నీఫా, లడక్ పోరాటాల్లోని 15 మందికి వీరచక్ర ప్రదానం

ఇండోర్, ఆగస్టు 3: 15 మందికి 'వీరచక్ర' ప్రదానం చేయబడుతున్నట్టు ప్రకటింపబడింది.

వారిలో 11 మంది నీఫా పోరాటంలో ఇద్దరు లడక్ పోరాటంలో ఇద్దరు కాంగోలో సమితి జరిపిన సైనికచర్యలో అద్భుత ధైర్య సాహసాలను ప్రదర్శించారు.

నాగ విద్రోహులను ఎదుర్కోవటంలో ధైర్యసాహసాలను ప్రదర్శించిన ఇద్దరికి తృతీయశ్రేణి అశోకచక్రాలు యిస్తున్నారు.

వీరచక్ర ఈ క్రింది వారికి లభించాయి.

సిపాయి నూరాలాల్ (పంజాబ్‌దళం), సుబేదార్ బ్రజేంద్రదంరదాయ్ (రాజపుట్ దళం), ఆనంత్‌రాం, హ. సోదాగర్‌సింగ్ (రాజపుట్ దళం), హ. కౌలాసింగ్ ఖపా (గూర్కా రైఫిల్స్), కీ. శ. సర్దార్‌సింగ్, సిపాయి జగజోత్‌సింగ్ (రాజపుట్‌దళం), సు. దివాన్‌చంద్ (లడక్ బాలభటులదళం), కెప్టెన్ రదర్‌ఫోర్డ్ రోనరియో (సిక్కు రైఫిల్ ఇన్‌ఫెంట్రీ), లెఫ్టి. యోగ్‌రాజ్ పట్నా (సిక్కుదళం), జతన్‌సింగ్ గుసైన్ (గర్వాల్ రైఫిల్స్), త్రిలోక్ సింగ్ నేగి, రైఫిల్‌మన్ గోపాల్‌సింగ్ గుసైన్, రైఫిల్‌మన్ జీతోసింగ్. విలియాంథర్‌వాఘ్ పదన్ (మద్రాసు దళం.)

తోకచక్ర కిరుపను పొందినవారు: ప్రిసాల్ బహదూర్‌లింబూ, నస్పుర్ తిలక్‌మాన్ పథక్.

చైనా పౌరచౌకీల వెనుక సేనల సమీకరణ

—శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 3: చైనీయులు ఉత్తరసరిహద్దున 20 కిలోమీటర్ల నిస్సైనిక మండలంలో పౌరచౌకీలు నిర్మించారని, అయితే ఇవి పౌరచౌకీలుగా మాత్రమే లేవని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తనతో చెప్పినట్లు పార్లమెంటులోని పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ హేంబారువా వెల్లడించారు.

శ్రీ బారువా ఇటీవలే సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి వచ్చారు. ఇవాళ ఈయన ప్రధానమంత్రిని కలుసుకుని 50 నిముషాల సేపు మాట్లాడారు.

ఈ పౌరచౌకీలవెనుక సైనికబలం అండగా నిలిచి ఉందని, ఆయుధ బలాన్నికూడా వారు ఎక్కువ చేసుకున్నారని ప్రధానమంత్రి చెప్పారట.

చైనీయులు మళ్లీ భారతదేశంపై దాడి చేస్తారా అన్నప్రశ్నకు సమాధానం వర్షాకాలంలో ఇరువైపులా కొన్ని ఇబ్బందులు తప్పవని నెహ్రూ తనతో అన్నట్లు శ్రీ బారువా చెప్పారు.

పెకింగ్‌లో సింహళ మాజీ రాయబారి పెరీరా, సరిహద్దులో చైనాసేనల కేంద్రీకరణ వార్తలన్నీ అసత్యమని అన్నసంగతి ప్రధానమంత్రి దృష్టికితేగా "పెరీరా చెప్పింది తప్పు. బహుశా పెకింగ్‌లో తాను విన్నవి అయివ వల్లించిఉంటారు" అని నెహ్రూ అన్నారు.

సరిహద్దులలో తమి పరిస్థితి గురించి కొందరో రాజ్యాలకు తెలియజేశామని అయితే ఇంకా సమాధానం రాలేదని ప్రధానమంత్రి చెప్పారు.

రష్యా చైనాల మధ్య సిద్ధాంత విభేదాలవల్ల భారత్‌కు ఏమాత్రం ప్రయోజనం ఉందని శ్రీ నెహ్రూను బారువా అడగ్గా, సైనికంగా ఇంతవరకూ ఏ ప్రయోజనం లేదుగాని కావలసినంత సర్వనాశం మాత్రంభారత్‌కు లభించిందని నెహ్రూ చెప్పారు.

"తటస్థ విధానం కేవలం ఒక వివాదంగా మాత్రమే మారిందని నేను అనగా ప్రధానమంత్రి నాతో ఏకభవించలేదు. ఉభయ కూటాలలో చీలికలు ఏర్పడటం మళ్లీ పాశ్చాత్య ప్రపంచంలో కొత్త కలయికలు కన్పిస్తుండటం చూస్తే తటస్థ విధానం నెగ్గినట్లుగానే కన్పిస్తుంది" అని నెహ్రూ అన్నట్లు బారువా చెప్పారు

"వాయిస్ ఆఫ్ అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందం తటస్థ విధానానికి విరుద్ధమే. దానుండి బయటపడటం చాలా కష్టంగా ఉంటుంది" అని నెహ్రూ అన్నట్లు బారువా వెల్లడించారు.

గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టులు

బెంగుళూరు, ఆగస్టు 4: దేశంలో 46 సాంద్ర గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టులను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వము నిశ్చయించుకున్నదని, వాటిలో రెండు ప్రాజెక్టులు తుంకూర్ ధార్వార్‌లను మూడవ ప్రణాళికలోనే కేటాయించబడుతాయని, ఒక్కొక్క ప్రాజెక్టుకు రు 20 లక్షలు ఖర్చు అవుతుందని మైసూరు పరిశ్రమల మంత్రి శ్రీ కె. మల్లప్ప విన్న ఢిల్లీనుండి రాగానే ఇక్కడ చెప్పారు. (స్వ. వి.)

అణ్వస్త్రాల నిషేధం: చైనా లేఖలు

పెకింగ్, ఆగస్టు 2: అణ్వస్త్రాల పూర్తి నిషేధం, ధ్వంసం గురించి చర్చించడానికి వివిధదేశాల అధిపతుల సమావేశం జరగాలని చైనా తాను చేసిన ప్రతిపాదన వివరిస్తూ ఒక లేఖ ప్రపంచ వివిధదేశాల రాయబారులకు నేడు అందజేసింది. తన ప్రతిపాదనలను తోటి దేశాలు సానుభూతితో పరిశీలించగలవన్న ఆశను వ్యక్తంచేసింది. ఈ ప్రతిపాదనలను గురించి జూలై 31 న చైనా ప్రకటించివున్నది:

వరంగల్ జిల్లాలో కాంగ్రెసు ఎన్నికోద్యోగులు

డి. సి. సి. కార్యవర్గంచే 11 మంది పేర్ల సిఫార్సు

(స్వకీయ విలేఖరి)

వరంగల్, ఆగస్టు 4: వరంగల్ జిల్లాలో కాంగ్రెసు ఎన్నికల నిర్వహించడానికి జిల్లా డిప్యూటి రిటర్నింగ్ ఆఫీసర్ల ఏర్పరుచుకుంటి 11 మంది పేర్లను జిల్లా కాంగ్రెసు కార్యవర్గము, జిల్లా రిటర్నింగ్ ఆఫీసరుకు సిఫారసు చేసింది: శ్రీయుతులు ఎ. గోపాలరావు—దేవరకొండ, డి. పుల్లారెడ్డి — చిల్లంచెర్ల, వి. భాస్కరరెడ్డి - కొడకండ్ల; జె. లక్ష్మారెడ్డి — జనగాం; ఎస్. యాదగిరి—చెరియాల; వి. రాజేశ్వరరావు—హనుమకొండ; మాటూరి వరసింహారావు—వరంగల్; టి. వేంకటేశ్వరరావు—హసన్‌పర్తి; ఎస్. చిత్తరంజన్‌రెడ్డి—వరదన్నపేట; బసాని కైలాసమ్ — పర్కాల; వి. పాండురావు—పరకాలలో;

జిల్లా కాంగ్రెసు సంఘం కార్యనిర్వాహక సమావేశము, సంఘాధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి అధ్యక్షతన మొన్న హనుమకొండలో జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ప్రసాద్ పర్యవేక్షణలో జరిగినది. మొత్తం 20 మంది సభ్యులలో 19 మంది సమావేశానికి హాజరయ్యారు. జిల్లా కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షుడు డా॥ టి. ఎస్. మూర్తి, కార్యదర్శి శ్రీ కె. కొమారయ్య, సభ్యుడు శ్రీ ఆరెళ్లి బుచ్చయ్యగార్లు జిల్లా డిప్యూటి రిటర్నింగ్ ఆఫీసర్ల పదవులకు నిలబడిగా తాము తెచ్చిన పేర్ల జాబితాను సమర్పించి, సమావేశంనుండి వెళ్లిపోయారు.

ఆ తరువాత డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి "ఆంధ్రపత్రిక" విలేకరితో మాట్లాడుతూ, జిల్లాలో 13 నియోజక వర్గాలున్నా, 11 నియోజక వర్గాలకు మాత్రమే ప్రాథమిక సభ్యత్వమున్నదని, జిల్లాలో మొత్తము ప్రాథమిక సభ్యత్వ సంఖ్య 53 వేలు అని చెప్పారు.

మండలస్థాయిలో కాంగ్రెసు సంస్థాగత ఎన్నికలు నిర్వహించడానికి అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించిటానికి 50 మంది పేర్ల జాబితాను జిల్లా కాంగ్రెసు సంఘముకూడా సమర్పించినదనీ, డిప్యూటి రిటర్నింగ్ ఆఫీసర్లనుగాని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లనుగాని నియమించడములో తుదినిర్ణయము ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు దేనని శ్రీ వి. వెంకటరెడ్డి చెప్పారు.

సిక్కిమ్ మహారాజకుమార్ ఢిల్లీ ప్రయాణం

గాంగ్‌టక్, ఆగస్టు 4: సిక్కిమ్ మహారాజకుమార్ కలకత్తామీదుగా ఢిల్లీకి నిన్న యిక్కడనుండి బయలుదేరి వెళ్లారు. ఆయనవెంట దివాన్ శ్రీ జలేశ్వర్ ప్రసాద్‌కూడావున్నారు.

సిక్కిమ్ మహారాజకుమార్ ఢిల్లీలో వారం రోజులు వుంటారని, సిక్కిమ్ పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన విషయాలకుగూర్చి కేంద్రప్రభుత్వ అధికార్లతో చర్చిస్తారని తెలిసింది. ప్రస్తుతపు దివాన్ సెప్టెంబర్ ఒకటవతేదీన పదవీ విరమణ చేయవలసివున్న ది

అకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, ఆగస్టు 6

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని: (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 పసుతాంశం 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 సుగమ సంగీత 7-45 రాగమంజరి 8-15 విజయవాడవార్త 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు సాహిత్యములో రసవద్ఘట్టాలు 12-10 పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళావాణి (విజయవాడనుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి 1-40 హిం. వా. 2-00 బిబిసి 2-10 ఉ. వా. 2-20 బిబిసి 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 సుగమ సంగీత్ 6-30 రాగవాణి: మారుశోభలకు 7-15 కన్నడ శోభలకు 7-30 బిబిసి 7-45 రేడియో వార్తావాహిని 8-00 శోభలుకోరిన పాటలు 8 30 వి. బి. కనకదుర్గ 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 ఆంగ్ల ప్రసంగం 10-00 సిహెచ్. భీమశంకరరావు ఖయాల్ 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ బిబిసి 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ బిబిసి 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ బిబిసి 12-10 వి. వి. కనకదుర్గ 12-30 ఎ బిబిసి 2-00 వాతావరణ సూచన, గజల కదంబం 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు.)

సా॥ 6-00 ఎ బిబిసి 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యవంధిని సాహిత్య కార్యక్రమం 7-45 ఎ బిబిసి 9-15 భారతదేశం చైనాభూతం 9-30 విశ్వ విద్యాలయాలు (హైదరాబాద్‌నుండి రిలే) 10 00 ఇంజక్కుడి విజ్ఞానాన్ని పెంచు: వాదనంతరం 10-35 వాతావరణ సూచన, ప్రసార స

కంపెనీ సమావేశం:

దిలాతా ఐరన్ & స్టీల్ కంపెనీ లి॥

చేర్మన్ స్టేటుమెంటు

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ ఛేర్మన్ శ్రీ జే ఆర్ డీ. తాతా వారి స్టేటు మెంటు. ఇందులో 1963 మార్చి ఆఖరుతో అంతమైన సాలునకు కంపెనీ ఎనిచేసిన విధానమును వివరిస్తూ, కంపెనీ వాటాదారులందరికీ వీని కాపీలు పంపబడినవి. కంపెనీ వార్షిక సమావేశము 1963 ఆగస్టు 29 వ తేదీ గురువారము సా॥ 4-30 గంటలకు బిర్లా మతుశ్రీ సభాగార్, 19, మెర్రైన్ లైన్స్, బొంబాయి. యందు జరుపబడును.

సభ్యులకు,

మన ఉత్తర సరిహద్దుల్లో చైనా దండయాత్ర ప్రమాదం నిర్దుదిసంబువల్ల, ఇప్పుడు సమీక్ష జరుగుతున్న సంవత్సరము భారత దేశానికి మహా గడ్డు సమయమని చెప్పాలి. 1962 డిశంబర్‌లో చైనీయుల ఉపసంహరణతో పరిస్థితి కొంత నిలిచిపోయిన సైనిక చర్యలు, దేశం యొక్క ప్రాదేశిక అఖండత్వాన్ని పెద్దగా మార్చిందేమీ లేకపోయినా, దండయాత్ర ఆరంభకరం దేశం యొక్క ఆర్థిక పరిస్థితి తీవ్రంగా తయారైంది. భారత దేశంపై జరిగిన ఈస్వల్పమాత్రపు చైనాదండయాత్ర, చైనా సమ్యానికి సంబంధించిన ప్రమాదకరమైన భ్రమలను, వాటి మీద ఆధారపడిన ఇతర విధానాలను తుడిచిపెట్టివేసినందువల్ల, ఉత్తరోత్తర కీడులో మేలుగా పరిణమించి నప్పటికీ దుఃఖ భాజనములు, బహుశా శాశ్వతము అయిన అదనపు రక్షణ వ్యయ భారాన్ని అది మనపై మోపింది. అందులోను మన సమస్త సాధనసంపత్తి ఆర్థిక వృద్ధికి అవసరమై ఉన్న సమయంలో ఈ భారం వచ్చి పడ్డది. అలాంటి బలిష్ఠమైన శత్రువును ఎదుర్కొనటానికి, మనం సైనికంగా తయారుకో లేపనే విషయాన్ని గ్రహించటంలో మన రక్షణ యంత్రాంగాన్ని ఆధునిక పద్ధతులలో పటిష్ఠం చేయవలసిన అవసరం విస్మరిస్తే. అలాంటప్పుడు మన మొత్తం సాధన సంపత్తిలో చాలా పెద్ద భాగాన్ని, అది స్వల్పమే అయినా, దీని కింద శాశ్వ పెట్టటం తప్పనిసరి అయింది.

2. ఈ కొత్త భారం ఎంతటి విస్తారమైనది సైనాన్స్ చట్టం మనందరికీ స్పష్టం చేసింది. మన రక్షణంపు పటిష్టం చేయటానికి కావలసిన ద్రవ్యాన్ని సమకూర్చ వనరుల లేదనేవారు మనలో ఎవరూ ఉండరనే నా విశ్వాసం. ఆ చట్టంలోని నిర్దిష్టమైన అంశాలు ముఖ్యంగా సూపర్ ప్రాఫిట్స్ టాక్స్ విషయంలో ఎంతో ఆందోళన అసమానాలు వ్యక్తం చేయబడ్డాయి. ఆ విషయంపై అప్పట్లో బహిరంగంగాను, ప్రైవేటుగాను పూర్తి వాద ప్రతివాదాలు జరిగి ఉన్నాయి. ఆ భారాన్ని గురించి ఇంతకుముందు ఎంతో కష్టాన్నిగా నిరసిస్తూ తరువాత నే నిక్కడ దానిని సమర్థించటం వల్ల, ఫలితం ఉండదు. ఈ పన్ను ఆవరణలోకి వచ్చినప్పుడు దేశం యొక్క ఆర్థికాభివృద్ధికి అది హానికరమని తనే పక్షంలో పునః పరిశీలిస్తానని హామీ ఇచ్చి ఉన్న ఆర్థిక మంత్రి సమయం చూచి నిజంగా అట్లా చేస్తారని మనము ఆశిస్తాము. మధ్యంతర విషయంలో, ఈ సూపర్ ప్రాఫిట్స్ టాక్స్ మన కంపెనీ మీద ఎంత మాత్రం భారం మోపక పోవటం అదృష్టం. అలాంటి వ్యాపారంలో పెట్టబడిన విస్తారమైన పెట్టుబడి రిజర్వులే ఇందుకు కారణం.

3. ఇక మన స్వంత వ్యవహారాలకు వస్తే, ఈ సమీక్ష జరుగుతున్న యేడాదిలో కంపెనీ సంతృప్తి కరమైన పురోభివృద్ధి సాధించినట్లు, డైరెక్టర్లనివేదికలోక్కొల్లను చూస్తే వాటాదారులకు బోధపడుతుంది. ఉత్పత్తి, లాభాలు, రెండూ బాగా పెరిగాయి. గత ఏడుసంవత్సరాలుగా డబ్బు, కృషిరూపంలో విస్తారంగా పెట్టబడి పెట్టినదాని ఫలితాలు కంపెనీకి ఇప్పుడు కనిపిస్తున్నాయి.

4. పెట్టు ఫలితాలు కనిపించి దాదాపు బట్టి సాధారణ వాటాలమీద కొంతైనా హెచ్చుడివిడెండ్లను, డైరెక్టర్లు సిఫార్సు చేయగలిగినందుకు వారు ముఖ్యంగా అనందంగా ఉంది. వాటాదారుల చేరోనా డివిడెండు, విస్తరణ కార్యక్రమం ముందు కంటె, ఇంకా బాగాతక్కువగానే ఉన్నదంటే 1960నుండి, దేశంలో వచ్చిన పన్నుల రేట్లాలే అందుకు కారణం. అయితే అది తొత్తిగా మన చెప్పు చేతల్లో లేని విషయము. విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించక పోవటం ఆ భారం తప్పేదికాదు. మన కార్యాగారం యొక్క ఉత్పాదన శక్తిని రెట్టింపు చేసే అవకాశాన్ని ముందు ఆర్థిక మంత్రి సమయం చూచి నిజంగా అట్లా చేస్తారని మనము ఆశిద్దాము. మధ్యంతర విషయంలో, ఈ సూపర్ ప్రాఫిట్స్ టాక్స్ మన కంపెనీ మీద ఎంత మాత్రం భారం మోపక పోవటం అదృష్టం. అలాంటప్పుడు మన మొత్తం సాధన సంపత్తిలో చాలా పెద్ద భాగాన్ని, అది స్వల్పమే అయినా, దీని కింద శాశ్వ పెట్టటం తప్పనివరి అయింది.

2. ఈ కొత్త భారం ఎంతటి విస్తారమైనదీ సైనాన్స్ చట్టం మనందరికీ స్పష్టం చేసింది. మన రక్షణంపు పటిష్టం చేయటానికి కావలసిన ద్రవ్యాన్ని సమకూర్చ వనరుల లేదనేవారు మనలో ఎవరూ ఉండరనే నా విశ్వాసం. ఆ చట్టంలోని నిర్దిష్టమైన అంశాలు ముఖ్యంగా సూపర్ ప్రాఫిట్స్ టాక్స్ విషయంలో ఎంతో ఆందోళన అసమానాలు వ్యక్తం చేయబడ్డాయి. ఆ విషయంపై అప్పట్లో బహిరంగంగాను, ప్రైవేటుగాను పూర్తి వాద ప్రతివాదాలు జరిగి ఉన్నాయి. ఆ భారాన్ని గురించి ఇంతకుముందు ఎంతో కష్టాన్నిగా నిరసిస్తూ తరువాత నే నిక్కడ దానిని సమర్థించటం వల్ల, ఫలితం ఉండదు. ఈ పన్ను ఆవరణలోకి వచ్చినప్పుడు దేశం యొక్క ఆర్థికాభివృద్ధికి అది హానికరమని తనే పక్షంలో పునః పరిశీలిస్తానని హామీ ఇచ్చి ఉన్న

వ్యవసాయరంగంలో పథకాల అమలు

వివిధశాఖలమధ్య సహకారావశ్యకత: రాష్ట్రవ్యవసాయసమాజవికాసమంత్రివిజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 3:

వ్యవసాయ కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వాలని వాటి నిర్వహణలో అన్నిశాఖలమధ్య సన్నిహిత సహకారం, సామరస్య సంబంధాలు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రులు, సమాజవికాస మంత్రుల సంయుక్త సమావేశంలో నేడు అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలోని వ్యవసాయ సంస్థలను శక్త్యానుసారం పటిష్టం చేయాలని సర్వులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

వ్యవసాయశాఖ, సహకారశాఖలు, సహకార శాఖలకు మధ్య సహకారం ఉండాలని వారు నొక్కి చెప్పారు. వ్యవసాయ కార్యక్రమాల పథకాలలో పంచాయితీలవరకు వివరిస్తాయి. లోని అధికారులకు తగు అధికారం యివ్వబడాలని వారన్నారు.

కార్యాచరణ సంఘం

గ్రామసీమలు కార్యక్షేత్రంనుండి డెంబాన్ మెట్టు కమిషనరు రకు సహకారం ఉండేలాగున పని పర్యవేక్షించటానికి తత్సంబంధ విషయాలను మానుకోవటానికి ఒక కార్యాచరణ సంఘాన్ని నెలకొల్పాలని సర్వులు సూచించారు. దీనికి కేంద్రవ్యవసాయమంత్రి కా. రామజోగ్‌సింగ్ అధ్యక్షులుగా ఉంటారు. శ్రీ శ్రీనివాసరాయణ్, శ్రీ ఎస్. కె. డే, శ్రీ మోహన్‌లాల్ సహాధికారి, టీవార్, మహారాష్ట్ర, మద్రాసు. ఇస్పాం వ్యవసాయ మంత్రులు ఇందులో సభ్యులుగా ఉంటారు. రెండునెలలోగా ఈ కార్యనిర్వాహక సంఘం వివేదికను సమర్పించాలి.

డా. రామజోగ్‌సింగ్ ఈ సంయుక్త సమావేశాన్ని విర్వాటు చేశారు.

సమావేశంలో ఇటీవల న్యూ ఢిల్లీలో జరిగిన సమాజవికాస, పంచాయతీ రాజ్ వార్షిక సమావేశం వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలు, మరమ్మత్తుల అపార పథకాలపై గూర్చి చేసిన ముఖ్య సిఫార్సులపై చర్చించారు. వ్యవసాయ సరకుల విక్రయంలో సాధించిన అభివృద్ధిని గురించి కూడా చర్చించారు.

వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలలో గ్రామీణ వ్యవసాయోత్పత్తి తగుకాల రచన, మెట్టసేద్యం, భూసార సంరక్షణ, ఎరువులు, మైనర్ ఇరిగేషన్, సరవరాలు, సేవలు, వ్యవసాయరుణం, వ్యవసాయోత్పత్తిని పెంచటానికి పోషకాలు మున్నగునవి ఉన్నాయి.

గ్రామీణ పథకాల రచన

గ్రామీణ పథకాల రచనకు తేలికగా రైతులు నిర్వహించగలవిగా ఉండాలని సమావేశ సభ్యులు భావించారు. అన్ని గ్రామాలకు ఉత్పత్తి పథకాలు రచించటం ఆచరణ యోగ్యంకాదని వారు భావించారు.

తాము, కేంద్ర వ్యవసాయ మంత్రి కలసి ఒకనమూనా పథకాన్ని రచింపజేయటానికి ఢిల్లీ సమీపంలోని ఒక గ్రామాన్ని సందర్శించాలనుకుంటున్నామని అధికంగా పనిచేస్తామని రాష్ట్రప్రభుత్వాలు తగు సహకారంతో దానిని అమలు చేసుకోవచ్చునని రాష్ట్రప్రభుత్వం పరిశీలనకు దానిని సమర్పిస్తామని కేంద్ర సమాజ వికాస మంత్రి శ్రీ దేవేంద్ర చేశారు.

భూసార సంరక్షణ కార్యక్రమ నిర్వహణను సాంకేతిక సిబ్బంది నిర్వహించాలని ఒకే ఒక ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి అధ్వర్యం వహించాలని సమావేశ సభ్యులు సిఫార్సు చేశారు.

మైనర్ ఇరిగేషను

మైనర్ ఇరిగేషను పథకాల నిర్వహణకు ఆర్థిక గరిష్ట పరిమితిని రు 10 లక్షల నుండి రు 15 లక్షలకు పెంచాలని వారు సూచించారు. రాష్ట్రప్రభుత్వాలకు అదనపు నిధులు నివ్వాలని వారు కోరారు.

పశులింకం విత్తనాలకు సంబంధించిన కార్యక్రమం చేపుకున్న అంచనకు చాలా వెనకబడివున్నదని సభ్యులు భావించారు.

హైబ్రిడ్ మొక్కజొన్న ఉత్పత్తి కార్యక్రమంవల్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కేంద్రవ్యవసాయశాఖ తరఫున రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

ఉక్కు, ఇనుము కొరత

వ్యవసాయపనుకు అవసరమైన ఇనుము ఉక్కు సరఫరాలో కలుగుతున్న చిక్కులను గురించి సమావేశంలో పరిశీలించారు. ఆహార, వ్యవసాయశాఖ ఈ విషయాన్ని ఉక్కు, భారీపరిశ్రమలశాఖతో సంప్రదించి తగు పరిష్కారాన్ని తీసుకురావాలని సభ్యులు సూచించారు.

కేంద్రవ్యవసాయమంత్రి డా. రాంజీ భాయ్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రాలలో వ్యవసాయ డైరెక్టర్ల వ్యవస్థలను పటిష్టం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దేశంలో మరొక ఎరువుల ఫ్యాక్టరీని వెంటనే నెలకొల్పాలని వచ్చినమాట మను శ్రద్ధగా పరిశీలిస్తామని వారు హామీ ఇచ్చారు.

ప్రభుత్వశాఖల కృషి సమన్వయం ముఖ్యం: శ్రీ దే

మాన్‌ఢిల్లీ, ఆగస్టు 1: ప్రభుత్వం అనుసరించే వివిధ విధానాలు తగు సమన్వయం లేకపోతే గ్రామీణ అభివృద్ధి పథకాలు సఫలం కాగలవు అని సమాజ వికాస మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు రాష్ట్రాల సమాజ-వికాస పంచాయతీ రాజ్య మంత్రుల వార్షిక సమావేశంలో చెప్పారు. ఇంకా ఇలా అన్నారు.

"ప్రభుత్వ విధానాలు విభజించబడినవికావు. సమాజంలో ఒకవర్గం బాగాలు, మరొకవర్గం ఆటోమేటిక్ తుపాకులు ధరించినట్లే ప్రభుత్వం వారి సంగతి వారికే వదలివేయడం జరుగుతుంది"

"భూసంస్కరణలు ఏవో జరిగినా రైతులకు ఇంతగా లాభించలేదు. కౌలుదారుల స్థితి చెప్పనలవికాదు. అతడి భూమి గురించి పోరాడి మరణించిన వ్యవసాయదారుల సంఖ్య ఎంత? సమాజంలో నూతనోత్సాహం నింపటం ఎలా? కాని మానవశక్తి నియోగానికి అత్యధిక ప్రాముఖ్యాన్నివ్వనిదే అది సాధ్యం కాదు. పైగా అట్టి సమాజం స్వేచ్ఛగా జీవించజాలదు. మనిషే మన సాధనం, మనిషే మన లక్ష్యం. కనుక దృఢకాయుడయిన ప్రతి వ్యక్తి లాభదాయకమయిన ఉపాధిని పొందగలిగేలా గా ఎదగ రచన జరగాలి. గ్రామాలలో ఇంతవరకు సాగుతున్న కృషి అన్నిరకాల సౌకర్యాలు కలిగించడమే. ఆర్థికంగా ఏమీ సహాయం అందించలేక పోయాం."

"గ్రామీణ సంస్థలు వ్యవసాయంపై శక్తి కేంద్రీకరించాలంటే వాటిని విధుంసీకరణ, బంగారం సేకరణవంటి కార్యక్రమాలు వారిని ఆకర్షించలేవు. వచ్చే ఎదేళ్ళకు సరిపోగల పథకాలు, ఆలోచనలు, నిర్ధారంగావున్నాయి. కాని వాటిని సరిగా అమలుచేసే సాధనాలే కావాలి."

సమాజవికాస కార్యక్రమాలు అమలుచేసే వారికి ఎదేదో ఆదేశాలు పంపడం, విసిగించడం మానాలి. నిర్ధేశాలు లేకుండా అదేపనిగా చర్చలుసాగిస్తూ పోవడంకూడా జరగుండదు."

"పంచాయతీలకు సరిపడు నన్ని సంపదాయాలు ఏర్పడాలి లేకపోతే రద్దుచేసిన 500 సంస్థానాల స్థానే 5 వేల జమీందారీ రాజ్యాలు ఏర్పడగలవు"

"సమాజవికాస ఉద్యమం దేశంలోని గ్రామసీమలో మారిపోట 90 వంతులదాకా అందుకున్నది. అక్కడ 2 నాటికి ఆ మిగతాకూడా వచ్చినుంది. పంచాయతీరాజ్యం 10 రాష్ట్రాలలో నెలకొన్నది. కొద్దినెలలో ఇంకో రెండు రాష్ట్రాలలో కూడా ఏర్పడుతుంది."



భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఉభయదేశాల వాణిజ్య వ్యవహారాలను చర్చించడానికి నేపాలీ ప్రతినిధివర్గం భారతదేశానికి వచ్చింది. జులై 26 నుంచి ఢిల్లీలో చర్చలు ప్రారంభమై మొన్న ఆగస్టు 2 న ముగిశాయి. నేపాలీ ప్రతినిధివర్గం నాయకుడు భారతలోని నేపాలీ రాయబారియైన యదునాథ్ ఖనాల్. భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శి రాజ్‌వాది, నేపాలీ ప్రతినిధివర్గం నాయకుడు యదునాథ్ ఖనాల్ ఒప్పందంపై సంతకాలు చేస్తున్న దృశ్యం.

వ్యవసాయాభివృద్ధికి సమూనా పథకాలు

కేంద్రంచే తయారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఇటీవల ఏర్పాటైన వ్యవసాయ పెట్టుబడిసంస్థ సహాయం లభించే విధంగా, వ్యవసాయాభివృద్ధికిగాను కేంద్రప్రభుత్వం కొన్ని సమూనా పథకాలను రూపొందిస్తోంది.

కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ జి ఆర్. కామత్ నేడు ఈ విషయం తెల్పారు.

శ్రీ కామత్ ఈ వేళ రాష్ట్రాల వ్యవసాయ శాఖల కార్యదర్శులను, డైరెక్టర్లను ఇక్కడ కలుసుకున్నారు.

ఇప్పుడు తయారుచేస్తున్న పథకాలు ప్రత్యేక సహకారాలు ఏమిటో వివరించి తరువాత, వాటిని (పథకాలను) రాష్ట్రాలకు అందజేయటం జరుగుతుందని శ్రీ కామత్ చెప్పారు.

అఖిలభారత వ్యవసాయశాఖ నొకటి ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లుకూడా ఆయన తెల్పారు.

సమష్టి వైమానిక విన్యాసాలు అవసరం

దేశరక్షణలో భారత సిబ్బందికి శిక్షణ లభిస్తుందని శ్రీ శాస్త్రి సమర్థన

ఇండోర్, ఆగస్టు 3:

సమష్టి వైమానికవిన్యాసాల కార్యక్రమంతోనహా పాశ్చాత్య సైనికసహాయాన్ని ప్రతిపక్షాలు, ముఖ్యంగా పార్లమెంటులో కమ్యూనిస్టులు విమర్శించినప్పటికీ రక్షణసన్నాహాలు కొనసాగించటానికి భారతప్రభుత్వం దృఢనిర్ణయం చేసుకున్నదని దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ స్పష్టంచేశారు.

భారతదేశం, తన రక్షణవర్గంను చులకన చేయజాలదని, రాష్ట్రస్థాయిలో వారు గురోజులుగా యిక్కడ జరుగుతున్న కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణశిబిరంలో ప్రసంగిస్తూ దేశీయాంగమంత్రి పేర్కొన్నారు.

వివిధ బిల్లులనుంచి తెరదుపుదలపై గా కాంగ్రెస్ ప్రతినిధులు పార్లమెంటు వేటు అంతిమ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండలాయ్, మంత్రులు, ఉపమంత్రులు హాజరైనారు

సమష్టి వైమానిక విన్యాసాలు కేవలం ఒకశిక్షణ కార్యక్రమం మాత్రమేనని దానికి అంగీకరించటంవల్ల, భారతదేశం, తన తటస్థవిధానాన్ని సరిదిద్దుకోవటం గాని, మార్పులుగాని చేయలేదని శ్రీ లాల్‌బహదూర్ విశద చేశారు. వివిధమైన అంశాలు గాని, వత్తిడిగాని లేకుండా సైనికసహాయాన్ని ఏదేశంయిచ్చినా భారతదేశం స్వీకరిస్తుందన్నారు. ఇలాంటి శిక్షణకార్యక్రమాలు దేశరక్షణకు అవసరమని మంత్రి నొక్కి చెప్పారు.

గత అక్టోబర్‌లో చైనీయులు దండయాత్ర జరిపినప్పటి సమయంలో పార్టీ, ప్రభుత్వం, దేశం పైకంగా బాగా సన్నద్ధంగా ఉన్నదనీ, ప్రజలు నిరాశ చెందటానికాగాని, భయపడటానికాగాని కారణం కనిపించడంలేదనీ ఆయన హామీయిచ్చారు. లడక్ రంగంలో మన జవాన్లు అద్భుతంగా పోరాడారు. నేఫాలో మాత్రం కొన్ని బలహీనతల కారణంగా భారతదేశం కొంతవరకు దెబ్బతిన్నది" అన్నారు.

ఆహారమయ్యే పక్షంలో అమెరికా, సోవియట్ యూనియన్లు రెండూ భారత్‌కు తోడ్పడటానికి తమ అంగీకారాన్ని వ్యక్తపరచాయంటూ, భారతదేశంపై చైనా మళ్ళీ దాడి చేసే పక్షంలో అమెరికా, భారతదేశానికి తోడ్పడుతుందన్న అధ్యక్షుడు కెనెడి ప్రకటనను శ్రీ లాల్‌బహదూర్ జ్ఞప్తికి తెచ్చారు. అమెరికా సహాయం చాలా ఉదారంగా ఉంటున్నదనటాన్ని బట్టుకొనవలసి ఉంటుందన్నారు.

"అర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని ఎవరూ తప్పుపట్టరేదు. ఆచార్య కృపలానీ గూడా సైన్యంమీద పెట్టే ఖర్చును తగ్గించమని ప్రభుత్వాన్ని కోరినట్టు జ్ఞప్తికలదు.

చైనా తన సైన్యాలను సరిహద్దులమీద మళ్ళీ కేంద్రీకరిస్తున్నది. ప్రజలు లోగడ కంటే గూడా ఎక్కువ త్యాగాలు చేయవలసిన అవసరం ఏర్పడవచ్చు అని శ్రీ శాస్త్రి హెచ్చరించారు.

భారత తటస్థ విధానంపై జరుగుతున్న విమర్శను ప్రస్తావించి, యిటీవల మాస్కోలో జరిగిన ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాల అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడిక గూడా యీ విధానాన్నే ప్రతిబింబిస్తున్నదన్నారు. వివిధ ప్రభుత్వ సిద్ధాంతాలు, విధానాలు శాంతియుత సహజీవనం చేయవచ్చునని ప్రకటించి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రపంచ సంతకానికి మార్గదర్శకులై నారనీ, మాస్కో ఒడంబడికకు భారతదేశం లోబడిందని సహజీవన తత్వమే చాలావరకు కారణమని శ్రీ క్రుష్చేవ్ గూడా యిటీవల శ్లాఘించి ఉన్నారనీ కేంద్ర మంత్రి చెప్పారు.

సమితిలో చైనా ప్రవేశాన్ని భారతదేశం మొదటినుంచీ కోరుతునే ఉన్నదనీ, చైనా సమితిలో సభ్యదేశంగా ఉండి ఉన్నట్లయితే నిరుడు భారత్‌మీద దాడి జరిపి ఉండేది కాదనటానికి సావకాశం ఉన్నదనీ అన్నారు.

చైనా విధానాలు, ప్రమాదకరమైన పద్ధతులు, ఆదేశాన్ని అంతకంతకు ఏకాకిని చేస్తున్నాయని చెప్పారు.

ఉత్తర సరిహద్దున చైనా సైన్యాలు

జమ్ము కాశ్మీర్ జాతీయ మహాసభ చర్చ

శ్రీనగర్, ఆగస్టు 4: ఉత్తర సరిహద్దు వెంట చైనా భారీ ఎత్తున సైన్యాలను సమీకరించిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని జమ్ము కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యవర్గము నిన్న పరిశీలించినది. పరిస్థితి నెదుర్కొనేందుకు తీసుకోదగు చర్యలను గూర్చి కార్యవర్గము చర్చించినది.

మాస్కోకు డీన్ రస్క్, హోమ్‌ల ఆగమనం

విస్తృత ఒప్పందాలపై ఆశాభావం

మాస్కో, ఆగస్టు 4: అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్‌హోమ్ నిన్న నిక్కడకు విమానంలో వచ్చారు. సోమవారంనాడు వీరూ, సోవియెట్ ప్రతినిధి అణ్వస్త్ర పాటవపరీక్ష నిషేధ పరిమితఒప్పందంపై సంతకాలు చెయ్యనున్నారు. ఈ ఒప్పందం విస్తృతమైన మరికొన్ని ఒడంబడికలకు దారితీయగలదనే ఆశాభావాన్ని రస్క్, హోమ్‌లు వ్యక్తపరిచారు.

నిర్బంధ ఒడంబడికకాని, ప్రాక్కక్షిను సంబంధంలో మరికొన్ని ముఖ్యాంశాలపై చర్చలు కాని ఇప్పుడు జరిగే అవకాశం కానరాదంటారు.

సోమవారంనాడు పరీక్షా నిషేధపరిమితి ఒప్పందంపై సంతకాలు జరుగుతవి. మూడు రాజ్యాల ప్రతినిధుల మధ్య పరంపరగా జరిగే చర్చలే ఆ పుతనికాని సంప్రతింపులుకావని పాశ్చాత్య అధికారులు పేర్కొంటున్నారు.

శ్రీ రస్క్ సోవియెట్ రష్యాలో ఐదురోజులు వుంటారు. లార్డ్‌హోమ్ అంతకు ఒకటి రెండురోజు కుముందే వెళ్ళిపోతారు.

శ్రీ రస్క్ వు. కోస్ కి నాయకులతో విశేషంగా మాట్లాడుతూ సోవియెట్ స్నేహితులు తమరాజధాని ఇదే ప్రభుత్వ వర్గీయమన్నారు. 16 ఏళ్ల తర్వాత ఇన్నాళ్లకు అమెరికా విదేశాంగమంత్రి మాస్కో వచ్చారన్నారు.

"నేనిక్కడకు రావడంలో ముఖ్యోద్దేశం వాతావరణంలో, అంతరిక్షంలో, జలగర్భంలో అణ్వాయుధశక్తి పరీక్షలను నిషేధించే ఒడబడికపై సంతకాలు చెయ్యడం. పరీక్షా నిషేధం ఒక ముఖ్య ఘట్టమే. ఇది చరిత్రాత్మక సంఘటన కావచ్చు" అని శ్రీ రస్క్ చెప్పారు.

లార్డ్ హోమ్ మాట్లాడుతూ ఇంతవరకు జరిపినది శుభారంభమే, మరికొన్ని అంశాలలో కూడా ఒప్పందానికి ప్రయత్నించగలమని తెలియజేశారు. మంచిరోజులూ, నిర్మాణాత్మక కృషికి మంచి అవకాశాలు కన్పిస్తున్నవన్నారు.

చైనా-అఫ్ఘన్ సరిహద్దు వప్పందం

త్వరలో సంతకాలు

కాబూల్, జూలై 31 చైనా-అఫ్ఘన్ సరిహద్దు విభజించే లాంచనప్రాయమయిన వప్పందంపై సంతకం చేసేందుకు అఫ్ఘన్ మంత్రి ఒకరు త్వరలో పెకింగ్ వెడతారని ప్రధాని శ్రీ మహమ్మద్ యూసఫ్ నేడొక గోష్ఠిలో తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆచితూచియయిన పరిహద్దు విభజన వప్పందం జరుగుతుందని, దీనిగురించి అభిప్రాయభేదాలు లేవని వివరించారు. పాకిస్తాన్‌తో మామూలు సంబంధాలుకలిగి ఏర్పడినవని, రాయబారులు త్వరలో బాధ్యతలు స్వీకరిస్తారని చెప్పారు.

పాకిస్తాన్ రక్షణ: అమెరికా విధానంలో మార్పులేదు

బాల్స్ ప్రకటనపై రేగిన దుమారాన్ని సర్దుబాటుచేస్తూ మెక్నాగీ హామీ

కరాచీ, ఆగస్టు 2: పాకిస్తాన్ స్వతంత్ర్యం, రక్షణకు సంబంధించి అమెరికా విధానంలో ఎటువంటి మార్పులేదని కరాచీలోని అమెరికన్ రాయబారి, శ్రీ వాల్టర్ పి. మెక్నాగీ ప్రకటించారు.

భారత్, పాకిస్తాన్ దేశాలలో విదేశమైనా మరొకదానిపై దాడిజరిపితే దానిని విరోధించటానికి ఆదేశం సమితి ద్వారా చేయగలిగినదంతా చేస్తుందని న్యూఢిల్లీలో అమెరికా రాయబారి శ్రీ ఛెస్టర్ బవుల్స్ పత్రికా విలేఖరులగోష్ఠిలో చెప్పారని చేశారు. ఆ విషయమై పాక్ వార్తాపత్రికలు అమెరికా నవంబరు 1, 1962 న యిచ్చిన హామీని వెనక్కి తీసుకుంటున్నవని వ్యాఖ్యానించాయి. సమితిలోకాని మరే ఇతర అంతర్జాతీయ సంస్థలోకాని ప్రమేయం లేకుండా పాకిస్తాన్ ప్రత్యేక సహాయాన్ని చేస్తానని అమెరికా ఆశ్రయ యిచ్చింది.

ఈ విషయమై కలిగిన ఆపోహను తొలగించటానికి శ్రీ మెక్నాగీ ఈ ప్రకటనచేశారు భారత్ తనకు అమెరికా యిస్తున్న సహాయాన్ని దుర్వినియోగంచేయకుండా ఎవరి ప్రమేయం లేకుండా అమెరికా తక్షణం చర్య తీసుకుంటుందని అమెరికా పాక్ ప్రభుత్వానికి అధికారికంగా హామీ యిస్తున్నదని శ్రీ మెక్నాగీ నవంబరు 19 న లేదీన తాము చేసిన ప్రకటన విషయాన్ని వారు గుర్తుకుతెచ్చారు. శ్రీ బవుల్స్ ప్రకటనలో లోపమేమీ లేనప్పటికీ విదేశీ దురాక్రమణ జరిగే సమయంలో అమెరికా పాకిస్తాన్‌కు చేసే పూర్తిసహాయం గురించి అందులో వెల్లడికాలేదని వారు తెల్పారు.

భారత్‌కు సహాయం చేయటంతో పాకిస్తాన్‌కు అమెరికా సహాయం తగ్గిపోయేమాట లేదని ఉభయ ప్రభుత్వాలకు స్పష్టంచేసినట్టు శ్రీ కెనెడీ చేసిన ప్రకటనను కూడ వారు గుర్తుకు తెచ్చారు.

అమెరికా విధానాన్ని సమర్థిస్తూ ఈ విధంగా బహిరంగ ప్రకటన చేయటమేగాక ఆటుంటేనే ప్రత్యేక హామీను కూడా పాక్ ప్రభుత్వానికి యిచ్చినట్టు రాయబారి వెల్లడి చేశారు. పాక్ విషయంలో అమెరికా వైఖరి మారలేదని స్పష్టంచేశారు.

పరిపాలనలో దుబారా అరికట్టటానికి కొత్తనిబంధనలు

లాల్ బహదూర్ వెల్లడి: పన్నులకు ప్రత్యామ్నాయం పరాధీనమేనని స్పష్టీకరణ

ఇండోర్, ఆగస్టు 3: పరిపాలనలో దుబారాను అరికట్టటానికి కేంద్రప్రభుత్వం కొత్త నియమ నిబంధనలను రూపొందిస్తున్నదని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ప్రకటించారు.

ప్రభుత్వ వ్యయంలో పొదుపుచేయటానికి అవకాశం ఉన్నదని అంగీకరిస్తూ అయితే యీ విషయంలో గట్టి చర్యలు తీసుకోవటాన్ని గురించి ఆలోచన జరుగుతున్నదని, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్రమంత్రి తెలిపారు.

పన్నులకు ప్రత్యామ్నాయం ఏదో ఒక అగ్రరాజ్యంతోనో, కూటమితోనో పొత్తుకలపటం లభ్యమవుతుందనీ అట్లాచేయటంవల్ల మన స్వాతంత్ర్యాన్ని, ఆత్మగౌరవాన్ని కోల్పోవలసి వస్తుందనీ ఆయన నొక్కి చెప్పారు.

ఆదనపుభారాన్ని భారతదేశం పూర్తిగా భరించటంలేదన్న పాశ్చాత్యదేశాల విమర్శను ప్రస్తావించి, మనమిప్పుడు చేస్తున్నత్యాగాలను, భరిస్తున్న పన్నులనుమాని అమెరికా బ్రిటన్లు విస్మరిస్తున్నాయన్నారు.

"ఈ పనులను ప్రభుత్వం నిర్వహించింది. ఏమైనప్పటికీ దేశంయొక్క రక్షణ పటిష్టతను పెంపుచేయటానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నది. కాబట్టి సైనిక సన్నాహాలకు రెట్టింపు ద్రవ్యాన్ని కేటాయించింది" అని శ్రీ శాస్త్రి చెప్పారు

కాంగ్రెస్‌వారికి శాస్త్రి హెచ్చరిక

ఇండోర్, ఆగస్టు 3. కాంగ్రెసు సభ్యులు బహిరంగంగా పరస్పరం ఒకరిపైనొకరు దూషించుకోవటానికి వీల్లేదంటూ ఇటీవల కేంద్ర పార్లమెంటరీబోర్డు యిచ్చిన ఆదేశాన్ని ఉల్లంఘిస్తున్న వారికి అంటే వారు ఎంతపెద్ద హోదాలో ఉన్నప్పటికీ వారిపై తీవ్రమైన క్రమశిక్షణచర్య తీసుకొనబడుతుందని దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు హెచ్చరించారు.

ఇటీవల మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెసు సభ్యుల తగాదాలనుచూసి ప్రధాని కంవరపడుతున్నారని ఈ విషయంలో వారు త్వరలో కొన్ని నిర్ణయాలను తీసుకోవచ్చు ననుకుంటున్నామని శ్రీ శాస్త్రి తెల్పారు.

ముఖ్యమంత్రులు లేక తమ నాయకుడిపై లంచగొండితనం ఆరోపిస్తున్న కాంగ్రెసు సభ్యుల 'కొత్త విధానాలు' శ్రీ శాస్త్రి నిరసించారు. ఆ ఆరోపణలు అనేకులు వ్యక్తికి గాని అధిష్ఠాన వర్గానికి కాని అందకముందే పత్రికలలో ప్రచురింపబడుతున్నాయని వారు తెల్పారు. వారి ఆరోపణలు గవర్నర్లకు జరగాలని వారు కులు వాటిని నిరాకరించి తగు పరిష్కారాన్ని చూపిస్తారని చెప్పారు.

వ్యవస్థకు అభివృద్ధికి సంబంధించిన పనులకు కాంగ్రెస్ సంస్థలో ఒక ప్రత్యేక విభాగం నెలకొనటం తమకిష్టమేనని వారు తెల్పారు

కాంగ్రెసు వారి తగాదాలు హిందీమాట్లాడని రాష్ట్రాలలో కన్నా మాట్లాడే రాష్ట్రాలలోనే ఎక్కువగా వ్యాపించి ఉన్నాయని వారన్నారు.

కాంగ్రెసు నాయకులకు తమవాదాలను వినిపించ జేయటానికి త్వరలో ఆంధ్రప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్ కాంగ్రెసు పార్టీలలోని ప్రత్యర్థి వర్గాలు 8 లేక 10 మందిలో కూడిన నిష్ణులను ఢిల్లీకి రప్పించనున్నట్లు శ్రీ శాస్త్రి వెల్లడి చేశారు. అభిప్రాయభేదాలను తొలగించి తగు దారులకుండా చేయటానికి ప్రయత్నాలు జరుగుతాయని వారు చెప్పారు.

కాంగ్రెసులో చీలికలు, ముఠాతత్వాలు మాసిపోకపోతే రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీకి నామరూపాలు లేకుండా పోతాయని వారు మధ్యప్రదేశ్ కాంగ్రెసుసభ్యులను హెచ్చరించారు.

ప్రతిపక్షాలకు శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

ఇండోర్, ఆగస్టు 3. రక్షణ సన్నాహాలను కుంటుపడ చేసే చర్యలకు పాల్పడవద్దని దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి దేశంలోని ప్రతిపక్షాలను విజ్ఞప్తి చేశారు.

నేటి రాత్రి ఒక బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ వారు ప్రజాస్వామ్యాలు చైనా దురాక్రమణవల్ల నిర్మాణక పరిస్థితి, ప్రస్తుతం సరిహద్దులో చైనా సేనలు కేంద్రీకరించి వుంచిన పరిస్థితియొక్క విషమతను గురించి అని వార్తాపత్రికలు, ప్రదర్శనలు, సమ్మెల వంటి రోదనమాలు ముప్పుగుడాలని పరిస్థితి మరింత క్లిష్టమైన మలుపు తీసుకోవద్దని కోరారు.

ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ

1200 పేజీలు — 300 బొమ్మలు

ఈ డిక్షనరీలో జనరల్ టర్మినాలజీ-సర్వీస్ కమిషన్ వాటిని, పైమ్యాలు, కళాశాల విద్యార్థులకును పరీక్షలలో ఉత్తీర్ణులగుటకు ఎంతో తోడ్పడును. వెల రు. 12/- పోస్టేజి ప్రత్యేకం.

బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు - 1.

బాధగా అసహ్యంగా ఉండే తామరనుంచి బయటపడండి!

తామర వుండేచోట అమ్యుతాంజన్‌వారి డెర్మల్ ఆయింట్‌మెంట్‌ని మర్దించి త్వరగా ఉపశమనం పొందండి. తామర భయంకరమైనదనుమ్యాధి. తామర వ్యాధినవాడు వుపయోగించే దువ్వెన, తుండు గుడ్డ, సబ్బు మొదలైనవి విడిగా వుంచుకోవాలి. పేర్కొనైన తామర వుందని తోస్తే వెంటనే అమ్యుతాంజన్‌వారి డెర్మల్ తైలాన్ని మర్దించండి.

అమ్యుతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ తైలాన్ని పాసిన కాళ్ళకు, గజ్జ, దురదలకు కూడా వాడవచ్చు.

అమృతాంజన్
లిమిటెడ్ వారి
డెర్మల్
ఆయింట్‌మెంట్

అమృతాంజన్ లిమిటెడ్
14/15, లజ్ పత్రి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1.

JWT/AM/D/2343

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టి.బి.పి.హెచ్.ఎల్.సి. స్కీము

డంపర్లు, ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లు, స్క్రాపర్లు మొదలైన భారీ యంత్రపరికరములకు ఆపరేటర్లు, మెకానిక్స్ కావలెను. లోగడ అనుభవము గలవారే దరఖాస్తు చేయగోరదమైనది. దరఖాస్తులో, దరఖాస్తుదార్ల అర్హతలు, అనుభవము, వయస్సు, కోరునట్టి కనీస వేతనము తెలుపుచూ, పెన్షనీ మోనియల్లు జతపరిచి యీ క్రింది సంతకముదారునకు పంపగలెను.

ఎస్. బి. రావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పీడబ్ల్యు.డి.,
మెకానికల్ డివిజన్, గార్లదిన్నె హేస్ట్,
అనంతపూరు జిల్లా.

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును

గైపానిల్
(గైప్ మిక్చర్)

'టువనాల్' వారి ప్రోడక్టు

మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,

రిజిస్టర్డ్ ఆఫీసు: మర్చెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.

బ్రాంచీలు: బొంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ, విజయవాడ, శ్రీనగర్, పాట్నా, కాన్‌పూర్, జైపూర్ సిటీ, జబల్‌పూర్, హైదరాబాద్, గౌహతి, ఎర్నాకులం, కటక్, చండీఘర్, బెంగుళూరు, అహమదాబాద్.

G/P/3

ప్రబంధాలు చదివి విశాల దృక్పథం అలవరుచుకోవాలి

అధికారవాంఛ దుష్టమైనదని రాజధాని సభలో రాధాకృష్ణ హితవు

హైదరాబాద్, ఆగస్టు 3: అధికారవాంఛ చాలా దుష్టమైందనీ, ఎంతటి వారినైనా లొంగదీస్తుందనీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. రాజకీయాలనుంచి కొంత సమయాన్ని మళ్ళించి ప్రబంధాలను చదివి విశాల దృక్పథమును అలవరచుకోవలసిందిగా రాజకీయ నాయకులకు సలహా ఇచ్చారు.

రాష్ట్రపతి ఇవాళ ఉదయం విశ్వవిద్యాలయం ఆవరణలో ఉస్మానియా విశ్వవిద్యాలయ గ్రంథాలయ భవనానికు ప్రారంభోత్సవము జరిపారు. ఆంధ్రప్రదేశ్ గవర్నరు, జనరల్ ఎన్. యం. శ్రీ నగేశ్ అధ్యక్షత వహించారు. ఉత్సవానికి విచ్చేసినవారిలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, అర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి; శాసన పరిషత్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు ఉన్నారు.

సభాస్థలికిరాగానే రాష్ట్రపతికి ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి స్వాగతమిచ్చారు. జాతీయగీతాలాపన జరుగుతూండగా రాష్ట్రపతి జాతీయ విద్యార్థి సైనిక దళము గౌరవవందనము స్వీకరించారు. శ్రీ యస్. నరోత్తమరెడ్డి, శ్రీ దేవులపల్లి రామానుజరావులతోనవో సిండికేట్ సభ్యులు రాష్ట్రపతికి పరిచయం చేయబడ్డారు.

సక్కగా నిర్మించిన ఈ నూతనభవనానికి ప్రారంభోత్సవము జరుపుతూ డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు: "ఈశుభదినము, ఆహ్లాదకరమైన వాతావరణములో పాల్గొనుటకు నాకు సంతోషంగా వుంది. సర్ అక్బర్ హైదరీ హయాంనుండి ఈ విశ్వవిద్యాలయం పురోభివృద్ధిని గమనిస్తూనే వున్నాను. సర్ అక్బర్ హైదరీ ఆశలు కొన్ని ఈనాడు నెరవేరుటకు వీలుకు చాలా ఆనందముగా వుంది. ఈ నూతన గ్రంథాలయం విజ్ఞానానికేగాక శీలము, దయలకు కేంద్రముగా వర్ధిల్లగలదని ఆశిస్తున్నాను.

బర్నార్డుషా, కార్లమార్క్సులాంటి ప్రపంచ వాఙ్మయకులు కొంతసమయాన్ని బ్రిటిష్ మ్యూజియం గ్రంథాలయంలో గడిపి అధ్యయనం చేసారు. 17 వ శతాబ్దపు శాస్త్రజ్ఞులు ఇటలీశాస్త్రజ్ఞుడు గెలీలియో, బ్రిటన్‌కు చెందిన న్యూటన్ తమ జీవితాన్నంతను విద్యార్థిగా గడిపారు. అధ్యయనము, విచారణ, పరిశోధనలువారి ధ్యేయం. అవాడు ప్రజలు, శాస్త్రజ్ఞుల మధ్య కులాభిమానము, స్వప్రజాభిమానము లేదు. మానవావళి శ్రేయస్సుకోసము అంతకనిపి పనిచేశారు. ఈనాడుకూడా అమెరికా, రష్యాల అంతరిక్ష పరిశోధనలో ఒకడొరులు సహకరించి వ్యవహరిస్తున్నారు.

'విద్యార్థులు చదువు ఎడల ఎక్కువశ్రద్ధ చూపాలి' నేటి విద్యార్థులకు లోటుగా కనిపించే వ్యవధేలేదు, ఆకాంక్ష లేకుండా వుంది. ప్రొఫెసర్లు చెప్పే నోట్సుతో తృప్తిపడుతున్నారు. ప్రబంధాలు చదువుటవలన దృక్పథము విశాలమై నిష్పక్షపాతము, దయ, సరియైన నిర్ణయం నిర్ణయించుకుంటాయి!

విద్యావంతులేగాక సమాజము సాగరిమముగా వుండాలి. కోపము, ఆశ, అసహనము మన స్వభావానికి సరిపడవు. ఈ అరిషడ్వర్గాలను అదుపులో వుంచాలి. విజ్ఞానసాధనా అనిశాస్త్రజ్ఞులు శాస్త్రవిజ్ఞానము సహనముతోకూడిన దైతే సహిష్ణుత్వము మనోభావాలను తెలుసుకొనుటకు తోడ్పడుతుంది.

అధికారవాంఛ మంచిదికాదు ఈ దుష్టమైన వాంఛవలన అనేకజాతులు నాశనమయ్యాయి."

యువతరమువారి స్వార్థత్యాగ స్వభావమును ప్రశంసిస్తూ రాష్ట్రపతి అన్నారు "లక్ష్యసాధనకోసము ప్రాణత్యాగము చేయడము గొప్ప విషయమే. ఆ దువలన యువవిద్యార్థులకు సరియైన నాయకత్వమును చూపించాలి. నేను ఆశావాదిని. భారతదేశము అయిదువేల సంవత్సరాలనుండి అనేక సంఘటనలను ఎదుర్కొని నిలబడింది. రాజకీయవాదులు తమ మంచికోసమైనా అధ్యయనము చేయాలి. రాజకీయాలనుండి కొంత సమయాన్ని మళ్ళించి వీటివా గ్రంథాలయంలో అధ్యయనము సాగించడము మంచిది.

యువకుల్లోని ఉత్సాహాన్ని ఏకోన్ముఖంచేసి దేశశ్రేయస్సుకు వినియోగించాలి. ఈ గ్రంథాలయం దీనిదిన ప్రవర్ధమానమై పెద్దలను, పిన్నలను విద్యావంతులుగా, విజ్ఞానవంతులుగా చేయగలదని ఆశిస్తున్నాను"

ఒకమీట నొక్కగానే ప్రపంచమైన గ్రంథాలయం తలుపులు తెరుచుకున్నాయి. ఈ గ్రంథాలయ భవన నిర్మాణానికు రు 13 లక్షలు ఖర్చుయింది. మూడంతస్తుల రెండు వంతుల ఖరుసు విశ్వవిద్యాలయ విరాళాల సంఘం, మిగిలిన ఖర్చును రాష్ట్రప్రభుత్వము భరించారు. విరాళాల సంఘం అధికారుల, పౌరుల సమిత్తాను మరో 2½ లక్షలు కూడా మంజూరు చేశారు. శిల్పము శ్రీ పాన్కల్ వీర్నాథి. శ్రీ సద్యుద్ అలీ ఆస్ఘర్ తదితర ఇంజనీర్లు కలసి నిర్మించారు.

విశ్వ విద్యాలయం ఆవరణలో కల్గి ఎత్తులయిన ప్రదేశములో వున్న ఈ గ్రంథాలయం నిర్మాణము 62 నేల చదరపుటడుగులు వుంది. పుస్తకాలు సాధకులకు సులభంగా అందుబాటులో వుండే విధంగా నిర్మించారు. గ్రంథాలయం 15 నేల చదరపు అడుగులుగల క్రింది అంతస్తులో వుంటాయి. ఉపయుక్తముగా పరిశోధన కొనసాగించడానికి వీలుగా పరిశోధనాశాలలు ఏర్పాటు చేయబడింది. ఎవరికివారు ఏకాంతముగా పరిశోధన సాగించుటకు, పరిశోధన సాధనాలను భద్రపరచుటకు అనువైన ఏర్పాట్లు చేశారు.

ఈ నూతన గ్రంథాలయ భవనమునకు 1956 లో అప్పట్లో ముఖ్యమంత్రిగా వున్న డాక్టర్ బెజవాడ గోపాలకృష్ణారావు శంకుస్థాపన చేశారు. 1957 లో డాక్టర్ జి. ఎస్. రెడ్డి అధ్యక్షులైన తరువాత నిర్మాణం జురుకుగా సాగింది.

ప్రస్తుతము నిత్య విద్యాలయ గ్రంథాలయంలో 1 లక్ష 25 వేల సంపుటాలు, 6 వేల ప్రాచ్యప్రతులు వున్నాయి. ఇవిగాక 500 పత్రికలు ప్రతేక సందర్భాలు వస్తూన్నాయి. వివిధ భాషల్లోని గ్రంథాలేగాక యేల్ విశ్వ విద్యాలయం, అమెరికా సహకార శాఖ, రష్యా బహూకరించిన గ్రంథాలు వున్నాయి. సర్ అక్బర్ హైదరీ 4125 సంపుటాలు, సర్వారల్ ముల్క్ 2912 గ్రంథాలను బహూకరించారు.

రాజమండ్రి పారిశుధ్యపు సిబ్బంది సమ్మె

జీతంలో తలా 3/-లు పట్టుకొనడమే కారణం

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 3: పట్టణంలో పనిచేసే మున్సిపల్ పారిశుధ్యపు సిబ్బంది 600 మంది నేటి ఉదయంనుండి సమ్మె చేస్తున్నారు. సమ్మె చేయబోతున్నట్లు ఎలాంటి నోటీసు యివ్వలేదని పురపాలక సంఘం అధికార్లు తెల్పారు.

సాధారణంగానే అనారోగ్యకరంగా వుండే పట్టణ వీధులనిండా చెత్తా చెదారము పడివున్నది. బ్రెట్ బ్రిడ్జినుకూడా అశుభ్రపరచలేదు.

ఒక్కొక్కరి జీతమునుండి నిన్న మూడు రూపాయలు అదనంగా తీసుకోబడినదని, ఆ మొత్తము నిర్బంధ డిపాజిట్‌కని అనమానిస్తున్నామని సమ్మె చేస్తున్న పనివాళ్లలో ఒక వర్గంవారు చెప్పారు. అదనంగా వసూలు చేసిన రు 3 లు ప్రాడెంట్ ఫండను పెంచిన మొత్తమని మరొకవర్గం పనివాళ్లు తెల్పారు.

ఒక్కొక్కరి జీతంనుంచి అదనంగా మూడేసి రూపాయల చొప్పున పట్టుకోవడమే ఈ సమ్మెకు కారణమని తెలుస్తున్నది.

సోఫ్జీ (యుగోస్లావియా) భూకంపంవల్ల కష్టాలపాలైన ప్రజలకు భారతప్రభుత్వం సహాయం పంపింది. భారత ప్రభుత్వ విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, బంగీలను యుగోస్లావియా రాయబారికి అప్పగిస్తున్న దృశ్యం.

గర్భ నిరోధానికి శస్త్ర చికిత్సలు

రోజుకు 10 నిర్వహించే వైద్యులకు గౌరవ భృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 3: గర్భధారణను నిరోధించే శస్త్ర చికిత్సలు రోజుకు కనీసం పదింటిని నిర్వహించే శస్త్రవైద్యులకు రోజుకు రు 100 గౌరవభృతి యివ్వటానికి భారత ప్రభుత్వం ఆమోదించింది.

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా. సుశీలానయ్యర్, నిన్న రాష్ట్రీ సమాజ అభివృద్ధిశాఖ మంత్రుల సమావేశంలో ప్రవంగించినప్పుడు యీ విషయం వెల్లడించారు.

ఆహార,వ్యవసాయశాఖల విలీనం: పాటిల్ సూచన

బాధ్యత ఒక్కరిపైనే వుండాలని వాదన: నిధులు తగినంతగా లేకపోవడంపై విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 2: అధికోత్పత్తి సాధించిన రైతులకు భూమిశిస్తు రద్దు చెయ్యడంవంటి చర్యల ద్వారా ప్రోత్సాహ ప్రోద్బలా లివ్వడం గురించి ఆలోచించవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ఆహార వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ సూచించారు.

ఇక్కడి విజ్ఞానభవనంలో రాష్ట్రాల వ్యవసాయ, సమాజ వికాసశాఖల మంత్రుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయం లాభదాయకమైన వృత్తిగా రైతు పరిగణించనిదే వ్యవసాయ నిశ్చేష్టవృద్ధి వుండబోదని నొక్కి చెప్పారు.

ఆహార, వ్యవసాయ సమస్యలను సమన్వయ దృక్పథంతో పరిష్కరించ యత్నించాలని కూడా కేంద్రమంత్రి సలహా యిచ్చారు.

ప్రధాన సూచి చిహ్నము ముఖ్యమంత్రులు వ్యవసాయశాఖను తీసుకొనలేకపోతే ఆహార, వ్యవసాయశాఖలు రెండింటికీ ఒకేమంత్రి నిర్వహించడం మంచిదని, విడివిడి నిర్వహణ వాంఛనీయంకాదని తెలిపారు.

"బాధ్యతలను పూర్తిగా ఎదుర్కొనాలి. అంతిమబాధ్యతఒక్కమంత్రిపైనే వుంటుంది. కాబట్టి ఆహార, వ్యవసాయశాఖలను కలపడం లాభదాయకమవుతుంది."

శ్రీ పాటిల్ తన ప్రసంగంలో ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు.

"విదేశీమారక ద్రవ్యానికి కటకట ఏర్పడిన ఈ రోజుల్లో ఆహార ధాన్యాలను, వదార్థాలను దిగుమతిచేసుకొనడం చాలా కష్టం. సమగ్ర వికాసం, సహకారంవంటి కార్యక్రమాలతో సహా అన్ని వ్యవసాయ కార్యకలాపాలను విలీనం చేసే విషయమై ఆలోచించవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తిచేస్తున్నాను. అప్పుడు ఒక్కమంత్రి వాటిపై అధిపత్యంవహించి రాష్ట్రానికి అవసరమైన ఆహారం ఉత్పత్తి చేసేందుకు సర్వ బాధ్యతవహిస్తారు. కేంద్రం కోటాకై ఏకరువుపెట్టదు.

"ఆహారం విషయంలో వచ్చే రెండు మూడునెలలు దేశానికి చాలా గడ్డురోజులు. గోదుమవలె చక్కెర, బియ్యం నిల్వలు సిద్ధం చేసివుంచితే ధరలను అదుపులోపెట్ట వీలవుతుంది.

"పదులక్షల టన్నుల చక్కెర నిల్వచెయ్య బడింది. అయితే విదేశీమారక ద్రవ్యార్జన నిమిత్తం పంచదార ఎగుమతి చెయ్యవలసి వచ్చింది."

తృతీయ ప్రణాళిక లక్ష్యాల సాధన

రెండురోజులు జరిగే ఈ సమావేశంలో వ్యవసాయ పరిస్థితి సింహావలోకనం చేస్తారు. తృతీయప్రణాళిక లక్ష్యాల సాధనకు మార్గాలు కూడా చర్చిస్తారు.

శ్రీ పాటిల్ కు ముందు కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ మాట్లాడుతూ భారత కర్షకోత్పాదకత ప్రధానంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి వుంటుందన్నారు. మంత్రులు, అధికారులు, కర్షకులు సహకరించి లక్ష్యం సాధించి తీరుతారనే ఆశాభావాన్ని ప్రకటించారు.

"ఆహారం విషయంలో వచ్చే రెండు మూడు నెలలు దేశానికి చాలా గడ్డురోజులు. గోదుమవలె చక్కెర, బియ్యం నిల్వలు సిద్ధం చేసివుంచితే ధరలను అదుపులోపెట్ట వీలవుతుంది.

"పదులక్షల టన్నుల చక్కెర నిల్వచెయ్య బడింది. అయితే విదేశీమారక ద్రవ్యార్జన నిమిత్తం పంచదార ఎగుమతి చెయ్యవలసి వచ్చింది."

శ్రీ పాటిల్ తన ప్రసంగంలో తృతీయ ప్రణాళికలోని మొదటిరెండు సంవత్సరాలలో వ్యవసాయోత్పత్తి వృద్ధిచెందక పోవడానికి కారణాలను వివరించారు. తగినంత ఆర్థిక వనతి మాంటపోవడం ఒక కారణంగా పేర్కొన్నారు. కొన్ని కొన్ని కార్య క్రమాలకు మూడు నాలుగేళ్లకు నిధులు కేటాయించక లేదన్నారు. ప్రత్యేకించి నిధులలో ఏటా కొన్ని కోటలు తప్పలేదన్నారు.

"1960–61 లో 70 కోట్లు ఖర్చుపెట్టగా తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో సగటున 85 కోట్ల రూపాయలు వ్యయం వరచినారు క్రమకు కొద్ది పరితం మాత్రమేకాని వచ్చింది. కార్యక్రమ విరహిత వ్యయం పెరగడం మరొక ఇబ్బంది అయింది. పీటన్నింటికి తగ్గట్టు ప్రకృతి కూడా నిర్దాక్షిణ్యంగా వున్నది. వనులు తగ్గినప్పుడు ఉత్పత్తి క్రమము పెరగ గలదని ఆశించడం లేదు. అని శ్రీ పాటిల్ అన్నారు ఆర్థికాది వనులు పరిమితంగా వున్నా స్వల్పకాలిక వళ్ళకాలతో అధికోత్పత్తి సాధనకు కృషి చెయ్యాలని శ్రీ పాటిల్ సలహా యిచ్చారు.

రైతులకు సులభ పద్ధతిలో సహాయం అందడానికి కృషి జరగాలి. డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ తన ప్రసంగక్రమ లో ఆలోచించారు వ్యవసాయోత్పత్తులు క్రయ మిశ్రయ సదుపాయులు వృద్ధి చెయ్యాలని కూడా ఆయన కోరారు.

పాకిస్తాన్ నేపాల్ వ్యాపార ఒప్పందం

రవాణాసదుపాయాలకు ఢిల్లీ సమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 3: పాకిస్తాన్‌తో వ్యాపార నిర్వహణకు నేపాలకు కావలసిన రవాణా సదుపాయాలు కల్పించడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని నేడు ఇక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్‌తో తన వ్యాపారం ఏ పరిమాణంలో ఉంటుందో, ఎన్నివాగన్లు కావలసి వస్తాయో ఏటి నాళ్ళమధ్య సరుకు రవాణా చేయవలసి ఉంటుందో సూచించవలసిందని నేపాల్‌ను కోరారు. ఈ వివరాలు తెలిసినట్లయితే ఏ పరిమాణంలో ఎలా టి రవాణా సదుపాయాలు సమకూర్చాలో భారతదేశంలోని అధికారులు అంచనా వేసుకో గలుగుతారు.

ఇప్పటి ఏర్పాట్లు 1960 భారత–నేపాల్ వాణిజ్య రవాణా ఒప్పందానికి లోబడే జరుగుతున్నట్లు భారత–నేపాల్ దేశాల ప్రతినిధి నర్సాలు వారంరోజులు మంతనాల అనంతరం విడుదల చేసిన సమిష్టి ప్రకటన తెల్పుతోంది.

తూరు పాకిస్తాన్ భారత సరిహద్దులో రధికాపూర్‌నుంచి, పశ్చిమ పాకిస్తాన్–భారత సరిహద్దలో నాగ్‌నుంచి రవాణా సదుపాయాలు కల్పించమని నేపాల్ భారత దేశాన్ని కోరింది.

రాజ్యాంగానికి 17 వ సవరణ

మసానీ విమర్శ

బొంబాయి, ఆగస్టు 2: భూములను స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి లభించజేసే నిమిత్తం రాజ్యాంగానికి చేయదలచిన 17 వ సవరణ "చట్ట మోసం" అని స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ మిన్నూ మసానీ ఈ వేళ ఇక్కడ చెప్పారు.

స్వతంత్రపార్టీ వాలుగవ వార్షికోత్సవం సందర్భంగా ఇక్కడ ఏర్పాటైన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఈ సవరణవల్ల కోట్లాదిరైతులు అరికంగా చాలా దెబ్బతింటారనీ, "వారిలో చాలామంది పూర్తిగా తుడిచిపెట్టుకు పోతారనీ" కూడా శ్రీ మసానీ తెల్పారు.

ఇన్ని సంవత్సరాలుగా కాంగ్రెసుపార్టి కొనసాగిస్తున్న పరిపాలనను సమీక్షిస్తూ, ప్రజలలో విపరీతమైన అసంతృప్తి బలిందనీ, దేశం "అశాంతిగా కమ్యూనిజానికి దారి పడతోంద"నీ ఆయన అన్నారు.

ఆకాశవాణి–వాయిస్ ఆఫ్ అమెరికాలమధ్య కుదిరిన ఒప్పందాన్ని ప్రస్తావించి, ఈ ఒప్పందాన్ని భారత ప్రభుత్వం ఎప్పుడు దోసి పుచ్చినట్లయితే, అమెరికా ప్రజలయొక్క ప్రభుత్వయొక్క విశ్వాసం కోల్పోతుందని శ్రీ మసానీ హెచ్చరించారు.

యుద్ధ పద్ధతులలో దక్షిణ ఆఫ్రికాకు అమెరికా శిక్షణ

1963 అంతంలో ఆయుధ ఆంక్షల విధింపు తర్వాతకూడాకొనసాగించేందుకు ఏర్పాట్లు

వాషింగ్టన్, ఆగస్టు 2:

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా విషయంలో అమెరికా ఆంక్షలు విధించదలచినా, దక్షిణ అట్లాంటిక్, హిందూమహాసముద్రాలలో జలాంతర్గాము విధ్వంసక యుద్ధశిక్షణ కార్యక్రమంలో ఆ దేశంతో సహకరిస్తూనేవుంటుందని అధికారులు నేడు ఇక్కడ తెల్పారు.

ఆ ప్రాంతం భద్రతను కాపాడటానికి ఈ సహకారం అవసరమనీ, జాతి విచక్షణ విధానం సమస్యతో దీనికెట్టి సంబంధం లేదనీ కూడా వీరు తెల్పారు.

1963 అంతంవరకూ ఆయుధాల సరఫరా

విశ్వరాజ్యసమితి, ఆగస్టు 2: లోగడ కుదుర్చుకున్న కాంట్రాక్టు ననుసరించి 1963 అంతం వరకూ అమెరికా దక్షిణాఫ్రికాకు అంతరిక్షంనుంచి అంతరిక్షంలోకి ప్రయోగించే రాకెట్లు, జలాంతర్గామి విధ్వంసక టార్పెడోలు సరఫరా చేయగలదని అనంతరం ఆదేశానికి ఆయుధాల సరఫరా సంపూర్ణమైన ఆంక్ష విధిస్తుందనీ, సమితిలో అమెరికా ప్రతినిధి వర్గానికి సంబంధించిన వాళాకరు నేడు తెలియజేశారు.

రంగుజాతివారిని అణిచి వెయ్యడానికి వినియోగించుకొనదగు ఆయుధాలు దక్షిణాఫ్రికాకు విక్రయం కాకుండా అమెరికా తగు చర్యలు తీసుకొనగలదంటూ అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ ఈ వేళ భద్రతా మండలిలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ సంగతి చెప్పారు.

స్వేచ్ఛాప్రియ ప్రపంచం అవసరాల దృష్ట్యా ఆయుధాల సరఫరాపై సంపూర్ణ నిషేధాన్ని పునః పరిశీలించవలసి వస్తే, అమెరికా ఆ పని చేస్తుందని ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా మీద భద్రతా మండలి ఆర్థిక సంబంధమైన ఆంక్షలు విధించటం పట్ల అమెరికా ప్రభుత్వ వ్యతిరేకతను ఆయన పునరుద్ఘాటించారు. అలాంటి ఆంక్షలు విధించి నట్లయితే ఆ దేశం జనాభా సంతటినీ శిక్షించినట్లు అవుతుందనీ, అంతేకాక సమితినిబంధనావళిలోని ఏడవ అధ్యాయాన్ని అనుసరించి శాంతికి ముప్పు తెచ్చి పెట్టిన సభ్య రాజ్యం మీద మాత్రమే వాటిని విధించ వచ్చునని అమెరికా భావిస్తోంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానానికి వ్యతిరేకంగా ఈ అధ్యాయాన్ని వర్తింపజేసే వీలులేదని కూడా అనుకుంటోంది.

జాతి విచక్షణ విధానం మూలంగా దక్షిణాఫ్రికాలో ప్రమాద భరితమైన పరిస్థితి నెలకొన్నదనీ 32 స్వతంత్ర ఆఫ్రికా రాజ్యాలు ఆరోపించాయి.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా నిలిపి వేయవలసిందిగా సభ్య రాజ్యాలకు విజ్ఞప్తి చేయవలసిందని ఘనా ప్రతినిధి శ్రీ ఎలెక్స్ క్వాయ్‌సన్— సాకే భద్రతా మండలిని కోరారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశాల నుంచి దక్షిణాఫ్రికాను వెలివేసిన సంగతి ప్రస్తావించి "దక్షిణాఫ్రికాను సమితి నుంచి బహిష్కరిస్తే గాని మన లక్ష్యాలు నెరవేరవు. అందుకని ఆ విషయం పరిశీలించ వలసిందిగా భద్రతామండలిని కోరుతున్నాం" అని శ్రీ సాకే అన్నారు.

"దక్షిణాఫ్రికా తన చర్యలవల్లను, మొండితనం వల్లను, ఆఫ్రికన్‌ల, తదితరుల భావాల పట్ల నిర్లక్ష్య వైఖరివల్ల సమితి సభ్యత్వానికి తన అనర్హతను నిరూపించుకున్నది. ఆ దేశం ఇప్పుడు తనకుతానై ఏకాకి అయింది. నైతికంగా వెలివేయబడింది" అని కూడా ఆయన అన్నారు.

ఉథాంట్ సూచన

బొంబాయి, ఆగస్టు 2: దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని ఇంకా కొనసాగించటం పట్ల అంతర్జాతీయ కార్మిక సంస్థ వ్యక్తం చేసిన "తీవ్ర ఆందోళనను" సమితి కార్యదర్శి ఉథాంట్ సమితిలో సభ్యత్వం కల రాజ్యాలన్నిటి దృష్టికీ తెచ్చారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రతినిధి వర్గం జూలై 25వ తేదీన ఉథాంట్‌ను కలుసుకుని ఒక విజ్ఞాపిక సమర్పించిందని, ఆ ప్రతినిధి వర్గం సభ్యుడు భారత ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు అయిన శ్రీ జవన్ హెచ్. తారా నేడు ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

ఆ విజ్ఞాపిక నకళ్ళను శ్రీ థాంట్ సమితిలో సభ్యత్వం కల రాజ్యాలన్నిటికీ అందజేశారని, అందులో ఉన్న అంశాలను ఆ రాజ్యాలు శ్రద్ధగా పరిశీలించగల వన్న నమ్మకం తమకు కలదని ఆయన చెప్పారని ఆయన చెప్పారని కూడా శ్రీ తారా వెల్లడించారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థనుంచి దక్షిణాఫ్రికాను బహిష్కరించడానికి ఆ సంస్థ నిబంధనావళిలో దలచిన సవరణల విషయమై సంప్రదించడానికి ఈ ప్రతినిధి వర్గం శ్రీ థాంట్‌ను కలుసు కున్నది.

పోర్చుగల్‌కు బ్రిటన్ ఆయుధాల సరఫరా

లండన్, ఆగస్టు 2: పోర్చుగల్‌కు ఆయుధాల సరఫరా విషయంలో తన విధానం మారలేదని బ్రిటిష్ ప్రభుత్వం నేడు సూచించింది.

పోర్చుగల్ ఆయుధాల సరఫరా నిషేధించాలని సూచిస్తూ భద్రతా మండలి చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వం అమలు జరుపుతుందా ? అని లేబర్‌పార్టీ సభ్యుడు శ్రీ విలియం వార్బీ ప్రశ్నించగా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ ఇలా సమాధానం చెప్పారు: "పోర్చుగల్‌కు సైనిక సామగ్రులు ఎగుమతి చెయ్యడానికి లైసెన్సులు ఇవ్వటంలో నాటో సభ్యదేశంగా దాని అవసరాలను పరిశీలించ వలసి ఉంటుంది. అయితే విదేశాలలోని పోర్చుగీసు వలసలకు ఆయుధాల సరఫరా మరొకవర్గం క్రిందకు వస్తుంది. ఈ సందర్భంలో వచ్చే దరఖాస్తులను ప్రస్తుతానికి పరిశీలించటం లేదు.

పోర్చుగల్‌తో ట్యునీసియా తెగతెంపులు

ట్యూనిస్, ఆగస్టు 2: పోర్చుగల్‌తో తనకు గల దౌత్యం సంబంధాలను తెగ తెంపులు చేసుకోవాలని ట్యునీసియా నేడు నిశ్చయించుకున్నట్లు ఈ వేళ ఇక్కడ అధికారిత్యా ప్రకటన వెలువడింది.

ఇక్కడ ఉన్న పోర్చుగీస్ ఛార్జిడి అఫైర్సుకు నేటి ఉదయం ఈ నిర్ణయాన్ని తెలియజేసినట్లు విదేశాంగశాఖ చేసిన ఈ ప్రకటన తెల్పుతోంది.

పాక్ సంకల్పం

కరాచీ, ఆగస్టు 3: కాశ్మీర్ సమస్యను, వచ్చే అక్టోబర్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో పాకిస్తాన్ ప్రతిపాదించ వచ్చునని, పాక్ తంతిపాలశాఖమంత్రి ఖాన్ ఎ. సబూర్ పాక్ వార్తాసంస్థ ప్రతినిధికి నిన్న లాహోర్‌లో చెప్పారు.

భారీ విద్యుత్ పరికరాలు

హైదరాబాదు, ఆగస్టు 2: ప్రస్తుతం అనుకుంటున్న ప్రకారంగనుకుని సక్రమంగా సాగినట్లయితే రామచంద్రపురంలో స్థాపించే భారీవిద్యుత్పరికరాల కర్మాగారంలో 1965 అంతానికిగాని లేకపోతే 1966 ప్రారంభంలో కాని ఉత్పత్తి ప్రారంభమవుతుందని నేడు పర్యాటక శాఖల సమయంలో శాసనసభ్యులతో ముఖ్యమంత్రి, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ వి. పి. రాఘవాచారిలేనప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇట్లా అన్నారు:

"ఈ మధ్యకేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇక్కడికి వచ్చియున్నారు. అప్పుడాయన ఈ ప్రాజెక్టును గురించి మాట్లాడారు. ఈ ప్రాజెక్టు పనిని అవటం కానిలేక ప్రాజెక్టునే ఎత్తివేయటం కాని జరగదని ఆయన నాకు హామీనిచ్చారు. అప్పటినుంచి ఆ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు చాలా చురుకుగా సాగుతున్నాయి. అంతేగాక ప్రాజెక్టు పరిపాలకుడిని కూడా ఒకరిని నియమించారు. ఇప్పుడు పనంతా ఆయన గుబారతగా సాగుతోంది.

"ఈ ప్రాజెక్టుకు స్థల నిర్ణయం విషయంలో రాష్ట్రం భరించిన ఖర్చు ఏ కొద్దిగా మాత్రమేఉన్నది. దీనికోసం 6550 ఎకరాల భూమి సేకరించబడింది. ఈ భూమికి పరిహారమిచ్చేందుకుగాను 1862–63 దాకా రు 8 లక్షలు ఖర్చయింది. అంతేగాక ఈ ప్రాజెక్టు అవసరాలకు నీరును సరఫరా చేసేందుకు మంజీరా నీటి సరఫరా పథకాన్ని నూర్పరచిన అవసరం కలగటంవల్ల రూ. కొంతఖర్చయింది. ఇట్లా 1963 మే వరకు ఈ ప్రాజెక్టు తాలూకు ఖర్చుకు రు 1,50,21,00 ఖర్చయినాయి.

"ఈ ప్రాజెక్టులో పెద్ద ఉద్యోగులు చిన్న ఉద్యోగులు కలిసి మొత్తం 157 మంది దాకా ఉన్నారు. వీరిలో ఆఫీసర్లు 28 మంది."

కృష్ణాకాంగ్రెస్ ఎన్నికలు

జిల్లా కార్యవర్గ సమావేశం

విజయవాడ, ఆగస్టు 3: జిల్లాలో కాంగ్రెసు ఎన్నికల నిర్వహణకు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లను, పోలింగ్ ఆఫీసర్లను ఎన్నుకునే సందర్భంగా కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గం ప్రత్యేక సమావేశం నిన్న మధ్యాహ్నము ఇక్కడ శ్రీ చిట్టి అధ్యక్షతన జరిగినది.

మొత్తం 15 మంది సభ్యులలోను 11 మంది మాత్రము సమావేశానికి హాజరయినారు. ప్రదర్శనలో జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ మరత్‌సింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్ల జాబితాను జిల్లా రిటర్నింగ్ ఆఫీసరుకు సమర్పించేందుకు శ్రీ చిట్టిని అధికారము యివ్వాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనను శ్రీ పేట బాపయ్య వ్యతిరేకించగా, తాము సూచించదలచినవారి పేర్ల జాబితాలను విడివిడిగా సమర్పించవలసిందని శ్రీ సురత్‌సింగ్ శ్రీ చిట్టిని, శ్రీ బాపయ్యను కోరారు.

వీరు ఇద్దరు సమర్పించేపేర్ల జాబితాలను హైదరాబాద్‌లో ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుకు సమర్పిస్తామని, ఆయన జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను ఖరారుచేసి, ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటిస్తారని శ్రీ సురత్‌సింగ్ పత్రికావిలేఖరులతో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ సివిల్ ఆడిట్ సిబ్బంది సహకార బ్యాంకు

మద్రాస్, ఆగస్టు 3: జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశములో 1963–64 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ సివిల్ ఆడిట్ ఆఫీసు సిబ్బంది సహకారబ్యాంకు డైరెక్టర్లుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు:

అధ్యక్షుడు శ్రీ హాండేశాబ్; కార్యదర్శి: శ్రీ బి. రంగనాథం; సహాయ కార్యదర్శి: శ్రీ కె. కాళహస్తి; డైరెక్టరు ఆడిటరు: శ్రీ కె. జగన్నాథచారి; సభ్యులు: శ్రీయుతులు యం. కె. జగన్నాథరావు, యన్. శ్రీరాములు, యం. వి. రమణ, కె. వి. సుందరం, మహమ

భద్రతా మండలిలో దక్షిణ ఆఫ్రికాపై చర్చ

కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

సమితి కార్యాలయం (న్యూయార్క్), ఆగస్టు 2: సమితి వ్యవస్థను ఉల్లంఘిస్తూ తన నిర్ణయాన్ని కొనసాగిస్తున్న దక్షిణాఫ్రికాపై గట్టి చర్యలు తీసుకోవాలని లైబీరియా, మడగాస్కర్ ప్రతినిధులు నేడు భద్రతా మండలి సమావేశంలో కోరారు.

నేటి సమావేశంలో అమెరికా శాంతి ప్రతినిధి, శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ ఈ విషయమై తమదేశం తన ఫైల్ రాజ్యాలలో ఎంత వరకు నిషేధిస్తున్నదీ చెప్పగలరు

సమితి వ్యవస్థను (వారాలు దక్షిణాఫ్రికాపై ఆదేశపూర్వకమైన చర్యను తీసుకోవటం. దక్షిణాఫ్రికాను సమితి నుంచి వెళ్లగొట్టటం కాని ఆర్థిక, వ్యాపార ఆంక్షలు విధించటం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకు యిష్టం లేనట్లు తెలుస్తున్నది. అయితే దక్షిణాఫ్రికా పరిమితంగా అయుధరహితం చేయాలని పశ్చిమరాజ్యాలను కోరటాని ఆ రాజ్యాలవారు సుముఖత చూపిస్తున్నారు.

లైబీరియా ప్రతినిధి, శ్రీ రిచర్డ్ గిబ్స్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా తన మామూలు అవసరాలకుమించి ఆయుధాలను సేకరించుకుంటున్నదని వాటిని సరిహద్దు రాజ్యాలపై ప్రయోగించ వలసి వస్తుందేమోనని ఈ పరిస్థితి పొరుగు ఆఫ్రికన్ రాష్ట్రాల శాంతిభద్రతలకు అపాయకరంగా ఉన్నదని తెల్పారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు రాజ్యాలు దక్షిణాఫ్రికాకు సహాయం చేసి దక్షిణాఫ్రికా తన విధానాలను ఎటువంటి ఆటంకం లేకుండా నెరవేర్చటానికి తోడ్పడుతున్నాయని వారు ఆరోపించారు.

భద్రతామండలిలో పోర్చుగల్ వలసలపై చర్చ జరుగుతున్నప్పుడు బ్రిటన్ ప్రతినిధి ఆఫ్రికన్ రాజ్యాల సమావేశానికి నిష్కర్షంగా రావలన్నారు. శ్రీ గిబ్స్ బ్రిటన్ పేరు ఎత్తకుండా బ్రిటన్‌పై దెబ్బతీశారు. దక్షిణాఫ్రికాకు బ్రిటన్ ఆయుధ సహాయం నిలిపివేయకూడదని కామన్స్‌సభలో వెలువడిన ప్రకటనలను ఉదహరిస్తూ వాటిని ఘాటుగా విమర్శించారు.

భారత సరిహద్దుల్లో చైనా సేనలు

ఫార్మోజా అధికారి ధృవీకరణ

తైపే, ఆగస్టు 3: భారతదేశం సరిహద్దుల్లో కమ్యూనిస్టు చైనా రంతరవాహినిగా సైన్యాలను చేరుస్తున్నట్టు ఫార్మోజా రక్షణ శాఖ అధికారి రియర్ అడ్మిరల్ సైయు-ఫెన్ ఒక ప్రకటనచేశారు.

కాయాయుద్వంలో పోల్చిన్న కమ్యూనిస్టు సైదతిదళాలు ఆగ్నేయ చైనాకోస్తాలో మోహరింపబడినట్లు గూడా ఆయన తెలియజేశారు.

తైవాన్‌మీద చూపుతో కమ్యూనిస్టులు వ్యవహరిస్తున్నట్లు కన్పిస్తున్నదని గూడా వైస్ అడ్మిరల్ ఫెన్ అన్నారు.



రాష్ట్రపతి డా. రాధాకృష్ణ జులై 29 న నిజామాబాద్ జిల్లా పరిషత్ నూతన భవనానికి ప్రారంభోత్సవంచేసి, ఆ సందర్భంలో జరిగిన పెద్ద బహిరంగసభలో ప్రసంగించారు.

భారతసరిహద్దుల్లో చైనా సైన్యసమీకరణకు రష్యా ఆందోళన

ఆర్. కె. నెహ్రూతో సోవియెట్ విదేశాంగమంత్రి గోష్ఠి: పెకింగ్-కరాచీల ఒప్పందం: మాస్కోకు భారత అధికారి వివరణ

మాస్కో, ఆగస్టు 3:

భారత్ సరిహద్దు పరిస్థితిపట్ల సోవియట్ రష్యా కలత చెందుతున్నది. భారత్ ఇప్పుడు ఏకరీతిలో వున్నదీ సోవియెట్ రష్యా సంపూర్ణంగా గ్రహించింది.

భారత విదేశీ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేటి ఉదయం సోవియెట్ విదేశాంగశాఖ కార్యాలయంలో విదేశాంగమంత్రి శ్రీ ఏ. ఏ. గ్రోమికోను కలుసుకొన్నప్పుడు ఆయన (గ్రోమికో) రష్యా ఆందోళనను బైటపెట్టినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో, భారత రాయబారి శ్రీ టి. ఎన్ కౌల్‌కూడా పాల్గొన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై అభిప్రాయాలను పరస్పరం వెలిబుచ్చుకొన్నారు

భారత సరిహద్దులో ఇటీవల చైనా సాయుధదళాలను కేంద్రీకరించి వుంచడంపై శ్రీ ఆర్. కె. నెహ్రూ శ్రీ గ్రోమికోకు తెలియపరిచారు. దీనికితోడు చైనా పాకిస్తాన్‌లు ఒడంబడిక చేసుకొనడంవల్ల పరిస్థితి మరీ ప్రమాదభరితమై భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నదన్నారు.

భారత్–చైనాలమధ్య శాంతియుతమైన గౌరవ ప్రదమైన పరిష్కారమే వాంఛనీయమని సోవియెట్ నాయకులు పునరుద్ఘాటించారు.

భారత్ అభిమతంకూడా ఇదేనని అయితే చైనా సైనిక ఒత్తిడికి, బలప్రయోగ బెదరింపుల కింద చైనాతో భారత్ సంప్రతింపులకు ఉపక్రమించరాదని శ్రీ ఆర్. కె. నెహ్రూ తెలియజేశారు.

దూరక్రమణకు భారత్ తలవొగ్గదని కృష్ణ సీతిలో సంప్రతింపులకు దిగడనికూడా ఆయన విశదపరిచారు.

దేశరక్షణ విషయంలో భారత్‌లో సామరస్యం ఒకవిధంగా మితవాదసమం ఇంకొకవిధంగా అల్లివున్నారని సోవియెట్ పత్రికలు ప్రచురించిన వ్యాఖ్యలు గురించి కూడా శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రస్తావించినట్లు భావిస్తున్నారు. రక్షణ విషయంలో సామరస్యం, మితవాదసమం అంటూ లేదని, మొత్తం దేశం దురాక్రమణ నిరోధానికి పరిపూర్ణైక్యత కలిగి వున్నదని విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి గట్టిగా చెప్పినాడు.

అణ్వస్త్ర పాటు పరీక్షా నిషేధ పరిమిత ఒప్పందం జరగడంవల్ల భారత ప్రభుత్వపు ఆనందామోదాలను అయన వ్యక్తపరిచారు శ్రీ కృష్ణన్, శ్రీ కెనెడీల రాజనీతిజ్ఞతవల్లనే ఇది సాధ్యమైందని కూడా ఆయన అన్నారు.

పరీక్షల సంపూర్ణ నిషేధానికి మాస్కో ఒడంబడిక నాంది కాగలదనే ఆశాభావం కూడా శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రకటించారు.

నెహ్రూను 'దేశ, విదేశ' పత్రికా ప్రతినిధులు కలుసుకొని సరిహద్దు పరిస్థితిపై ప్రశ్నలు వేశారు.

రష్యా భారత్‌కు సైనిక సహాయాన్ని వాగ్దానం చేసిందా? అని ఒకరు అడుగగా భారత ప్రభుత్వం పంపిన నిపుణులు సోవియెట్ అధికారులతో జరిపిన సంప్రతింపులు సంతృప్తికరంగా వున్నవని, వివరాలు తనకు తెలిసిన బైటపెట్టడానికిది సందర్భంకాదని శ్రీ నెహ్రూ జవాబిచ్చారు.

భారత్ ఏదేశంపైనా దురాక్రమణను ఉదేశించలేదని, శాంతి రక్షణకు సహాయపడే దుకై తన రక్షణ పటిష్టత వృద్ధి చేసుకోవాలనే మాత్రం అభిలషిస్తున్నదని ఆయన విశదం చేశారు.

"గత అక్టోబర్‌లో దండెత్తినప్పుడు పాకిస్తాన్ సహాయపడ్డానుంచి ఉపసంహరించిన దళాలను తిరిగి అక్కడకు పంపారా? పాకిస్తాన్ నుంచి సమానానికి అంటి ఆస్కారిస్తారా?" అని ఒక విలేకరి అడుగగా అన్ని ప్రమాణాలను భారత్ పూర్తిగా గమనించిందని, దేశ భద్రతకు అవసరమైన చర్యలన్నీ భారత్ తీసుకోగలదని ఆయన స్పష్టంచేశారు.

ఐరోపా నాయకులతో తాను చర్చలు జరిపినప్పుడు చైనా–భారత్ సంఘర్షణ కేవలం భారత దేశానికిసంబంధించినదేకాదని, మొత్తం ప్రపంచానికివర్తించేటట్టిదని విశదంచేసినట్లు వెల్లడించారు.

ఇంకొక ప్రశ్నకు జవాబిస్తూ "దురాక్రమణ నిరోధానికై మేము మా రక్షణ పటిమను వృద్ధిపరచదలచుకొన్నాము. ఇందుకు మిత్ర–సామ్యవాద రాజ్యాలనుంచి, మిత్ర పాశ్చాత్య రాజ్యాలనుంచి సహకారం తప్పక స్వీకరిస్తాము. అయినా చైనాతో గౌరవప్రదమైన సమాధానానికి భారత్ ఎల్లప్పుడు సిద్ధంగానే వుంటుంది.

మహిళాసభ మహత్తు

అంతర్జాతీయ వ్యవహారాలలో చైనా వైఖరిపై అడిగిన ఒక ప్రశ్నకు రాయబారి శ్రీ కౌల్ సమాధానమిస్తూ క్రిందటినెల మాస్కోలో అంతర్జాతీయ మహిళా మహాసభ జరిగినమీదట చాలామంది ప్రతినిధులాండ్రు చెప్పిన విషయాన్ని ఆయన వెల్లడిచేశారు.

"చైనీయులతో వ్యవహారాలు తేల్చుకొనడం ఎంత కష్టమో అంతవరకు మాకు తెలియదు. ఇక ఇప్పుడు భారత్ ఇబ్బందులు ఎటువంటివో ఇట్టే తెలుసుకోగలం" అని అనేకదేశాల ప్రతినిధులాండ్రు చెప్పినారని శ్రీ కౌల్ వెల్లడి చేశారు.

శాంతిపట్ల చైనా వైఖరి

అరుణా అసఫాలీ విమర్శ

న్యూఢిల్లీ, జులై 31:—శాంతి, నిరాయుధీకరణం, శాంతియుత సహజీవనం—ఈ సిద్ధాంతాలు పెట్టుబడిదారీ పద్ధతికి పుష్టిని చేకూరుస్తాయని, సిద్ధాంతాయని చైనా భావిస్తున్నదని, పెట్టుబడిదారీ పద్ధతిని యుద్ధం ద్వారా మాత్రమే నాశనం చేయాలని చైనా భావిస్తున్నదని శ్రీమతి అరుణా అసఫాలీ నేడు ఇచ్చట పేర్కొన్నారు.

ఇట్టి సిద్ధాంతాను పట్టుకుని ప్రేల్లాడుతున్నందువల్ల రష్యాలో జరిగిన ప్రపంచ మహిళా సభలో చైనా ఏకాకి అయిపోయిందని గూడా ఆమె విశదం చేశారు.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కర్మాగారం నిర్మాణం యు. పి. లో ఏర్పాటు: రష్యా సహాయం

మాస్కో, ఆగస్టు 3: యు. పి. లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కర్మాగారాన్ని నెలకొల్పడానికి రష్యాప్రభుత్వం భారత్‌కు సహాయం చేయనున్నట్లు టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ కర్మాగారం అసియాలో కంతకి పెద్ద దిగా వుండే విధంగా నిర్మింపబడుతుందనిగూడా ఈవార్త సంస్థ పేర్కొంటున్నది.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కలతలు

నెహ్రూ ఆందోళన

ఇందోర్, ఆగస్టు 2. మధ్యప్రదేశ్ కాంగ్రెసులో వ్యాపిస్తున్న కలతలు, కలహాలు, పట్టు ప్రధాని శ్రీ నెహ్రూ తమ తీవ్రఆందోళన వెల్లడి చారు. రాష్ట్రానికాం గెలుకు, పరిపాలనకు కూడా ఇవి చాలా హానికరిగిస్తున్నవని తెలిపారు.

కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం సందర్భంలో మాట్లాడిన సందేశంలో శ్రీనెహ్రూ కాంగ్రెసువాదుల ప్రవర్తన కర్తవ్యం విశదీకరించి తగాదాలు మానుకొని విభిన్నవర్గాల మధ్య సమైక్యత కుదిరేలా చూడడమేనని స్పష్టంచేశారు. తగాదాలకై శక్తిని వ్యర్థపరిస్తే ఘనకార్యాలేవీ సాధించలేమని వివరించారు.

ఉత్పత్తి పెచ్చుపెరుగు, కష్టార్జిత స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం, ప్రదేశిక సమగ్రత రక్షణ, ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటే ముఖ్యమైన సమస్యలని సూచించారు. భారత్ అన్ని దేశాలతో స్నేహ సంబంధాలు కలిగివుంటుందని ఏస్నేహిక కూటంలోనూ చేరదని తెల్లడించారు.

సోవియెట్ సైనిక సహాయం

మాస్కో, ఆగస్టు 3: భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడిక్కడ సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఏ. ఏ. గ్రోమికోతో సమావేశమైనట్టు తెలుస్తున్నది.

భారత్ సరిహద్దు పరిస్థితిపట్ల సోవియట్ రష్యా కలత చెందుతున్నది. భారత్ ఇప్పుడు ఏకరీతిలో వున్నదీ సోవియెట్ రష్యా సంపూర్ణంగా గ్రహించింది.

భారత విదేశీ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేటి ఉదయం సోవియెట్ విదేశాంగశాఖ కార్యాలయంలో విదేశాంగమంత్రి శ్రీ ఏ. ఏ. గ్రోమికోను కలుసుకొన్నప్పుడు ఆయన (గ్రోమికో) రష్యా ఆందోళనను బైటపెట్టినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో, భారత రాయబారి శ్రీ టి. ఎన్ కౌల్‌కూడా పాల్గొన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై అభిప్రాయాలను పరస్పరం వెలిబుచ్చుకొన్నారు

భారత సరిహద్దులో ఇటీవల చైనా సాయుధదళాలను కేంద్రీకరించి వుంచడంపై శ్రీ ఆర్. కె. నెహ్రూ శ్రీ గ్రోమికోకు తెలియపరిచారు. దీనికితోడు చైనా పాకిస్తాన్‌లు ఒడంబడిక చేసుకొనడంవల్ల పరిస్థితి మరీ ప్రమాదభరితమై భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నదన్నారు.

భారత్–చైనాలమధ్య శాంతియుతమైన గౌరవ ప్రదమైన పరిష్కారమే వాంఛనీయమని సోవియెట్ నాయకులు పునరుద్ఘాటించారు.

భారత్ అభిమతంకూడా ఇదేనని అయితే చైనా సైనిక ఒత్తిడికి, బలప్రయోగ బెదరింపుల కింద చైనాతో భారత్ సంప్రతింపులకు ఉపక్రమించరాదని శ్రీ ఆర్. కె. నెహ్రూ తెలియజేశారు.

దూరక్రమణకు భారత్ తలవొగ్గదని కృష్ణ సీతిలో సంప్రతింపులకు దిగడనికూడా ఆయన విశదపరిచారు.

దేశరక్షణ విషయంలో భారత్‌లో సామరస్యం ఒకవిధంగా మితవాదసమం ఇంకొకవిధంగా అల్లివున్నారని సోవియెట్ పత్రికలు ప్రచురించిన వ్యాఖ్యలు గురించి కూడా శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రస్తావించినట్లు భావిస్తున్నారు. రక్షణ విషయంలో సామరస్యం, మితవాదసమం అంటూ లేదని, మొత్తం దేశం దురాక్రమణ నిరోధానికి పరిపూర్ణైక్యత కలిగి వున్నదని విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి గట్టిగా చెప్పినాడు.

అణ్వస్త్ర పాటు పరీక్షా నిషేధ పరిమిత ఒప్పందం జరగడంవల్ల భారత ప్రభుత్వపు ఆనందామోదాలను అయన వ్యక్తపరిచారు శ్రీ కృష్ణన్, శ్రీ కెనెడీల రాజనీతిజ్ఞతవల్లనే ఇది సాధ్యమైందని కూడా ఆయన అన్నారు.

పరీక్షల సంపూర్ణ నిషేధానికి మాస్కో ఒడంబడిక నాంది కాగలదనే ఆశాభావం కూడా శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రకటించారు.

భారీ ఎత్తున చైనీయులను బహిష్కరించే ఆలోచనలేదు

పెకింగ్‌వార్త అసత్యమని ఢిల్లీఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఇంకా పై భారత్‌లోని చైనీయులను భారీఎత్తున స్వదేశానికి పంపివేసే ఉద్దేశ్యం భారత ప్రభుత్వానికేలేదని తెలుస్తున్నది.

దేహరాదూన్ శిబిరంలోని చైనా నిర్బంధితులలో చైనాకు వెళ్ళగోరిన వారుమందికి స్వదేశం పంపివేయటం జరిగిందని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. మద్రాసు సమీపం కొడైరోజాంక్తిరం ఏ. కె. చైనా నౌక తీసుకెళ్ళిన మూడవజట్టు చివరజట్టు.

ఇప్పుడు శిబిరంలో సుమారు 600 మంది చైనీయులు ఉన్నారు. వారంతా భారత్‌లో ఉండేటావిధే తా మిష్ట పడుతున్నట్టు తెలియజేశారు. చైనాకు వెళ్ళటం ఇష్టంలేని చైనీయులను బలవంతం చేయరాదని ప్రభుత్వం నిశ్చయించుకున్నది. అందువల్ల వారిని వాణిజ్య నౌకలద్వారా పంపిస్తారు. శిబిరాన్ని త్వరలో మూసివేయనున్నారు. చైనాకు వెళ్ళగా మిగిలివారిని శిబిరంను విడుదల చేస్తారు. వారి పునరావాస పథకాలను గూర్చి ప్రభుత్వం చురుగ్గా పరిశీలన చేస్తున్నది.

భారత్‌లో ఇంకా నిర్బంధంలోఉన్న అనేకమంది చైనీయులను స్వదేశం తీసుకొని వెళ్ళటానికి వలుగుసారి నౌకను పంపిస్తున్నట్టు చైనా భారత ప్రభుత్వానికి న్యూఢిల్లీలోని తన రాయబారి ప్రతినిధివర్గం ద్వారా తెలియజేసినట్టు పన్న పెకింగ్‌నుండి వచ్చిన సందేశం వెల్లడి చేసింది. దీన్ని చేరగా అంత ఎక్కువమంది చైనీయులు తెలరూ చైనాకు వెళ్ళగోరటం లేదని తెలుస్తుంది.

భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఇటీవల అమెరికా సందర్శించినప్పుడు వాషింగ్టన్‌లో అధ్యక్షులు కెనెడీతో కలుసుకున్నారు. ఈ చిత్రంలో ఎడమనుంచి: ఆర్. కె. ఖాడిల్కర్, లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుం సింగ్, ఎం. ఎస్. కౌల్ ఎస్. ఎస్. శ్రీవేది, జి. ఎస్. పఠాన్, ప్రొ॥ డి. సి. శర్మ, అమెరికా అధ్యక్షులు కెనెడీ, శ్రీమతి వైలెట్ అల్వా, అమెరికాలో భారతరాయబారి బి. కె. నెహ్రూ.

లక్నో పోలీసులచే లాఠీల ప్రయోగం

14 వ సెక్షన్ ఉల్లంఘన

లక్నో, ఆగస్టు 2: నగర మధ్యంలోవున్న అమీనాబాద్‌పార్కులో అల్పసంఖ్యాకుల గుంపు ఒకటి పోలీసులపై రాళ్లు రువ్వగా వారిని లాఠీల ప్రయోగంతో చెదరగొట్టారు. రేపు బారావఫాత్ జరుగనున్నందున జాగ్రత్తకోసం జిల్లా మేజస్ట్రేటు ఆ ప్రాంతంలో జారీచేసి వున్న 144 వ సెక్షన్‌కు భిన్నంగా ఈ గుంపు ఒక దూరక్రమణ సాధనాన్ని వాడాలని పట్టుబట్టింది.

ఒక ఇన్‌స్పెక్టరు, 9 గురు కానిస్టేబుల్స్ గాయపడ్డారు. గుంపు మూడు బస్సులను నాశనంచేసింది.

సహకారసంఘాలద్వారా మూడోవంతు వ్యాపారం

ధరల అదుపుకు, దొంగవర్తకం నిరోధానికి ప్రణాళికా సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 3:

దేశవ్యాప్తంగా వినియోగదార్ల, సహకార విక్రయశాలలు, చౌకధర దుకాణాలను ప్రోత్సహించే పర్యాలు కొన్ని ప్రణాళికా సంఘంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశములో నేడు ఖరారు అయినాయి.

ధరల పెరుగుదలను అరికట్టి, అధికలాభాలను నివారించుటకు, దొంగతనముగా నిల్వచేయడం లాంటి దుశ్చర్యలను అరికట్టుటకు గాను కొంత కాలవ్యవధిలో టోకువ్యాపారం, చిల్లర వ్యాపారంలో 25 నుంచి 30% ఈ సంఘాలద్వారా జరగాలనే ఉద్దేశ్యముతో ఈనిర్ణయాలుజరిగాయి.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. యల్. నందా అధ్యక్షతను జరిగిన ఈ సమావేశమునకు సమాజ వికాసమంత్రి శ్రీ ఎస్. కె. డే, ఆరోగ్యశాఖ మంత్రి, హోం, కార్మిక, ఆహార వ్యవసాయ, రవాణాశాఖల ఉపమంత్రులు హాజరయ్యారు.

సహకార సంఘాలు చౌకధర దుకాణాలుగా కూడా పనిచేయాలని జీవితావసర వస్తువులు, కంట్రోలు వస్తువుల వ్యాపారం ఈ సంఘాలద్వారా జరగాలని నిశ్చయించారు జీవితావసరవస్తువులే గాక వ్యాపారంలో ఇతరదైనందిన వాడకము వస్తువుల వ్యాపారం కూడా ఈ సంఘాలు చేయాలని భావించబడింది.

వంచదార వంపిణీకి వినియోగదార్ల సంఘాలకు ప్రాధాన్యము ఇవ్వాలని నిశ్చయించారు.

వాడకము వస్తువుల దిగుమతి విషయంలో వినియోగదార్ల సంఘాలను దిగుమతి వ్యాపారస్తులు, వాడకముదార్లతో సమానముగా పరిగణించాలని నిశ్చయమైంది.

నేడు జరిగిన సమావేశములో జరిగిన నిర్ణయాలు మరికొన్ని ఇలా వున్నాయి.

వినియోగదార్ల సంఘాలలో అవసరమైన శిక్షణలు నూరుశాతం అమ్మే విధానము వుండాలి. వస్త్రాలను వినియోగదార్ల సంఘాలకు ఎక్స్–మిల్లు రేటుకు సప్లయిచేయాలి.

వ్యాపార రంగములో తయారు అయ్యే వస్తువులలో కొంతశాతమును వినియోగదార్ల సంఘాలకు సరఫరాచేసే ఏర్పాటు చేయవలసిందిగా పరిశ్రమల మంత్రిత్వాన్ని కోరాలని నిర్ణయించారు. అసవరాలు తరువాత, జీవితావసర వస్తువుల సరఫరాకు ప్రాధాన్యము ఇవ్వాలని, టక్కులను అందుబాటులో వుంచాలని నిశ్చయించారు. గిడ్డంగి సౌకర్యాలు కల్పించాలని గిడ్డంగుల కార్పొరేషన్‌ను కోరారు

సమాజ వికాస మంత్రిత్వము నిర్వహాలు, అకౌంటింగ్ తదితర సిబ్బంది శిక్షణకు ఏర్పాట్లు చేస్తారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన వ్యవహారాలను చూచుటకుగాను కేంద్ర వ్యవస్థ ఒకటి ఏర్పడుతుంది. కార్యక్రమం అమలులో వివిధ మంత్రిత్వాలకు సంబంధం వున్నందున అధికార సమన్వయం సంఘం ఒకటి వుంటుంది.

వివిధ రాష్ట్రాలలో 94 సహకార టోకు విక్రయశాలలు, 1300 చిల్లర దుకాణాలు ఏర్పడినాయి. వచ్చే ఏడాది మార్చినాటికి 4 వేల చిల్లర దుకాణాలను ఏర్పాటు చేయవచ్చునని సమాజ వికాస మంత్రిత్వము విశ్వసిస్తోంది. ఈ విక్రయశాలల ఏర్పాటుకు హైదరాబాద్, మద్రాసులో బాగా జరిగింది. ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, బీహారు, పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలలో కార్యక్రమం ఇంకా ప్రారంభమే కాలేదు. సమాజ వికాస మంత్రిత్వమేగాక హోం, కార్మిక, మంత్రిత్వాలు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఇట్టి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

చోరీ అయిన బంగారం స్వాధీనం

తిరుపతి, ఆగస్టు 3: తిరుపతి దేవస్థానం స్వర్ణశుద్ధి కర్మాగారంలోనుంచి తస్కరింపబడిన 80 తులాల బంగారాన్ని ఇక్కడ ఒక ఇంట్లో పోలీసులు పట్టుకున్నారు.

ఈ సందర్భంలో స్వర్ణశుద్ధి కర్మాగారం తాలూకు ఒక నౌకరును అరెస్టు చేశారు.

రష్యా నాయకులపై శుల్లి చైనాదాడి

పీపుల్స్ డెయిలీ సంపాదకీయం

పెకింగ్, ఆగస్టు 3: అణ్వస్త్ర పాటు పరీక్షల నిషేధపు ఒప్పందాన్ని పురస్కరించుకుని చైనా ఈనేల మళ్ళీ రష్యామీద దాడి జరిపింది.

"పీపుల్స్ డెయిలీ" నేడొక సంపాదకీయం "వాస్తవ సోవియట్ నాయకులు" స్వరచిత వ్యాఖ్యానానికి" గురి అయ్యారని ప్రకటించింది.

ప్రపంచ శాంతిని ప్రమాదంలోకి నెట్టి ఆ ఒప్పందంమీద సంతకంచేసి సోవియట్ నాయకులు పెద్దమోసం చేశారని, "సామ్రాజ్యవాదాన్ని ప్రలోభపరుస్తున్న ప్రపంచ ప్రజాశక్తిని మధ్యపెట్టి, ఇంకా మోసగించేందుకు ఆ ఒప్పందాన్ని ఆకాశానికి ఎత్తివెయ్యడానికి వారు ఇప్పుడు కాయకుక్కలా ప్రయత్నిస్తున్నారని ఆ సంపాదకీయం పేర్కొన్నది.

"ఇలాంటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లయితే రష్యాదేశాలు కట్టు బడి పోతాయని, అమెరికా తన అణ్వాయుధశక్తి అభివృద్ధి పరుచుకోగలుగుతుందనీ, తద్వారా దురాక్రమణ ప్రోత్సహించినట్లు అవుతుందనీ సోవియట్ నాయకులు గతంలో ప్రకటించారు. కాని వారు ఇప్పుడు ఆత్మద్రోహం చేసుకుని, అది సోవియట్ యూనియన్ అనుసరిస్తున్న "శాంతియుత సహజీవన" విధానానికి కలిగిన విజయమని చెబుతున్నారు. ఆదిలో ప్రదర్శించినసమచిత్తైక్యతని పూర్తిగా విడనాడివారు ఈనాడు 180 డిగ్రీలు తిరిగారు. అని పీపుల్స్ డెయిలీ విమర్శించింది.

"చైనా ప్రభుత్వాన్ని, ప్రజలనుమాత్రమే కాక, సోవియట్ యూనియన్ సమచిత చైతన్యతని విమర్శించినవారి వందదినీకూడా ఈ విషయమే బాధిస్తోంది." అని కూడా ఆ పత్రిక తెల్పింది.

చైనా, పాకిస్తాన్‌లమధ్య విమాన సంబంధం

కరాచీ, ఆగస్టు 2: చైనా పాకిస్తాన్‌ల మధ్య వైమానిక సంబంధాన్ని నెలకొల్పటానికి సన్నాహాలకుగాను పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ అధికారులతో చర్చలు జరిపేందుకు లూసెన్ మధ్యలో చైనా పౌర వైమానిక ప్రతినిధిబృందం ఒకటి కరాచీ వస్తున్నది,

ఈ ఉభయ దేశాలమధ్య విమానయానానికి సంబంధించిన ఒడంబడికను అమలు జరిపే విషయంలో ప్రతి వ్యవహారము సత్వరం ప్రకారం జరుగుతున్నదని పి. ఐ. ఏ. మేనేజింగ్ డైరెక్టర్ ఎయిర్ మార్షల్ మోర్ షూర్‌ఖాన్ తెలియజేశారు.

ఆకలి కలిగించు మూడు రుచులైన రకములలో లభించును - అరటి, చాకొలెట్, ఆరంజ్.
225 గ్రాముల టిన్ను చిల్లర ధర రు. 6 నా0. అమ్మకపు పన్నూ, స్థానిక పన్నులు అదనం.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone. Madras 22244 & 21747 Hyderabad: 42703